పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 158 | సోమవారం 23-3-2026 | పేజీలు 12 | వెల 5/-


# వివక్ష చూపను

## ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలనూ అభివృద్ధి చేస్తాం..

- గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకూ సమానంగా నిధులిచ్చాం
- పదేళ్లలో కొడంగల్‌కు ఎన్ని ఇచ్చారో చర్చ పెడదామా!
- 2029లోనూ అధికారం మాదే.. ఎవరు అడ్డుకున్నా ఆగదు
- సిద్దిపేటలో గెలిచే కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి
- రైతులు వరే కాదు.. అన్ని పంటలనూ సాగుచేయాలి
- 50 లక్షల టన్నులకు మించి ధాన్యాన్ని కేంద్రం కొనట్లేదు
- తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపవద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన టీచర్లున్నారు
- రామగుండం ఎరువులను పూర్తిగా తెలంగాణ రైతులే వినియోగించుకునే అవకాశం ఇవ్వాలి
- నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభంలో సీఎం రేవంత్




**సిద్దిపేట, మార్చి 22 మీడియా టుడే**
ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై తనకు ఎలాంటి వివక్షా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో చూస్తానన్నారు. వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్‌కు ఎన్ని నిధులిచ్చారో, తాము అధికారంలోకి వచ్చాక గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకు ఎన్ని నిధులిచ్చామో చర్చిద్దాం రావాలని బీఆర్ఎ?సకు సవాల్ చేశారు. "పదేళ్లు ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. పదేళ్లు మమ్మల్ని ఆశీర్వదిస్తారు. ఎవరు అడ్డుకున్నా ఆగదు. 2029లో మళ్లీ మాదే అధికారం" అని ప్రకటించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో నిర్మించిన పామాయిల్ కర్మాగారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దీంతోపాటు రూ.50 కోట్లతో ఏర్పాటు చేయనున్న రిఫైనరీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. ఈ నియోజకవర్గంలో ఒకే కుటుంబం వారికి అవకాశం కల్పిస్తున్నారని, మార్పు చేస్తే మంచి జరుగుతుందో లేదో చూడండని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించే బాధ్యతను మంత్రులు దామోదర రాజనర్సింహకు, వివేక్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటపై తమకు ఎలాంటి వివక్ష లేదని, అధికారులు కూడా నిధుల విషయంలో పూర్తిగా సహకరించాలని అన్నారు. వివక్ష ఉంటే ఇక్కడ పామాయిల్ ఫ్యాక్టరీని కట్టించేవాళ్లం కాదని, దానిని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడినని చెప్పారు. ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం ఫ్యాక్టరీ కట్టలేదని, రైతుల కోసం నిర్మించామని స్పష్టం చేశారు.

### రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదు..

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండలేవని సీఎం రేవంత్ అన్నారు. రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే తన తపన అని చెప్పారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 28 నెలల్లోనే రూ.లక్షా 40 వేల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం ప్రతినెలా రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే.. తాము 28నెలల్లో ప్రతినెలా రూ.5500 కోట్ల చొప్పున రైతు సంక్షేమం కోసం వెచ్చించామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం పేర్కొన్నారు. కానీ, వరిపంట సాగు చేయడం వల్ల రైతులకు ఆశించిన లాభాలు ఉండవని, పంట మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వరి ఒక్కటే కాకుండా అన్ని రకాల పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహిస్తామన్నారు.

మిగతా 8లో...

# ముఖ్యమంత్రి కూడా నా పరిస్థితికి కారణమే

## అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను: జీవన్‌రెడ్డి



**జగిత్యాల, మార్చి 22 మీడియా టుడే**
'అవమానాలు భరిస్తూ ఇంకా కాంగ్రెస్‌లో కొనసాగలేను. 20 నెలలుగా తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నా. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం నా పరిస్థితికి కారణమే.. పార్టీకి ఈనెల 25న రాజీనామా చేస్తా' అని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని అధినాయకత్వానికి సూచించానని, కానీ అమలు చేయడం లేదన్నారు. ఫిరాయింపుదారులే కాంగ్రెస్‌ను నడిపిస్తున్నారని మండిపడ్డారు. 'సీఎం రేవంత్ వల్ల నా గౌరవానికి భంగం కలిగింది. నాకు సీఎం అంటే గౌరవమున్నా నా సమస్యకు పరిష్కారం ఆయన వద్ద కూడా లేదు. పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరంగా పెట్టగలరా? నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే సంజయ్ పాత్ర ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన సమయంలో ఎమ్మెల్సీగా ఉన్నా.. మంత్రి పదవికి అర్హుడిగా ఉన్నప్పటికీ నాకు దక్కకున్నా ఓపికతోనే ఉన్నా. ఇక తప్పట్లేదు. ఈనెల 25న కాంగ్రెస్‌కు రాజీనామా చేసి అభిమానులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటా' అని వెల్లడించారు.

## 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

**తిరువనంతపురం, మీడియా టుడే**



అసెంబ్లీ ఎన్నికల వేళ కేరళ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బీజేపీకి కాంగ్రెస్, రాహుల్ గాంధీ బి-టీమ్ అంటూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఏజెన్సీల నుంచి ఉపశమనం పొందిన విజయన్ ఎలా రాహుల్‌ను ప్రశ్నిస్తారని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఆదివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ కార్పొరేట్ ప్రయోజనాలపై నిరంతరం పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తూనే ఉన్నారని చెప్పారు. బీజేపీకి, ఎల్‌డీఎఫ్ సారథ్యంలోని కమ్యూనిస్టు పార్టీకి మధ్య అవగాహన ఉండే అవకాశం ఉందన్నారు. ఇందువల్లే పినరయి విజయన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# చికెన్ రికార్డ్..!

**కిలో ధర రూ 350, 370**
**ఒక్క వారంలోనే రూ.45 దాకా పెరిగిన ధర**
**నిజామాబాద్‌లో రూ.400కు చేరిన వైనం**
**పెళ్లిళ్లు, పండుగలతో చికెన్‌కు భారీ డిమాండ్**
**కోళ్లు బరువు పెరగకపోవడంతో తగ్గిన సరఫరా**
**ఎగుమతుల్లేక తగ్గిన గుడ్డు ధర.. డజను రూ.60**




**హైదరాబాద్, మార్చి 22 మీడియా టుడే**
రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయిలో కిలో చికెన్ ధర రూ.350-370కు చేరింది. చికెన్ ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటి సారి అని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఆదివారం(15వ తేదీన) కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.325 ఉండగా.. ఇప్పుడు రూ.370కి చేరింది. అంటే.. వారంలోనే రూ.45 వరకు పెరిగింది.

విత్ స్కిన్ చికెన్ (డ్రెస్డ్ చికెన్) కిలో రూ.320 పలకగా, లైవ్ చికెన్ రూ.210-220 మధ్య విక్రయించారు.నిజామాబాద్‌లో ఏకంగా కిలో ధర రూ. 400 పలికింది. ఇక బోన్‌లట?స చికెన్ కిలో రూ.700పైనే చెబుతున్నారు. వాస్తవానికి కొంతకాలంగా పెరుగుతూ వచ్చిన చికెన్ ధరలు... ఇటీవల మరింత వేగంగా పెరిగాయి. పంచాయతీ ఎన్నికలు, సమ్మక్క-సారక్క జాతర, ఆ తర్వాత మునిసిపాలిటీ ఎన్నికల ప్రభావానికితోడు పెళ్లిళ్ల సీజన్, రంజాన్ పండుగ నేపథ్యంలో చికెన్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సరఫరా తగ్గిపోవడంతో కిలో రూ.250గా ఉన్న ధర.. పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు కొన్ని రోజులుగా వాతావరణ అసమతుల్యత వల్ల కూడా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోయాయి. ఫామ్‌ల వద్దే కాకుండా, షాపులకు చేరిన తర్వాత కూడా కోళ్లు మరణిస్తుండటం పరిస్థితిని క్లిష్టంగా మార్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా కోడి పిల్లలను తెచ్చి పెంచుదామనుకునే రైతులు కూడా వెనుకడుగు వేస్తున్నారు.కొన్ని వారాల క్రితం వరకు హైదరాబాద్ సమీప ప్రాంతాల నుంచే సరఫరా జరిగేదని, ఇప్పుడు సిద్దిపేట, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కోళ్లు తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చికెన్ షాపుల యజమాన్యాలు చెబుతున్నాయి.

# 48 గంటలే గడువు..

**హోర్ముజ్ తెరవకుంటే మీ విద్యుత్ వ్యవస్థలను నాశనం చేస్తాం**
**ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం**
**తీవ్ర ప్రతీకారం తప్పదన్న ఇరాన్**



**వాషింగ్టన్ మార్చి 22: మీడియా టుడే**
హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లో పూర్తిగా తెరిచి, నౌకల స్వేచ్ఛా రవాణాకు వీలుకల్పించాలని.. లేకుంటే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. "ఇప్పటి నుంచి 48 గంటలలోగా హోర్ముజ్ జలసంధిని ఎలాంటి బెదిరింపులూ లేకుండా, పూర్తిగా తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై అమెరికా దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేస్తుంది. పెద్ద విద్యుత్ కేంద్రంతో మొదలుపెడతాం" అని ఆదివారం తెల్లవారుజామున ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. హోర్ముజ్ జలసంధి మూసివేత, పశ్చిమాసియాలో ఇంధన వ్యవస్థలపై పరస్పర దాడులతో చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఇరాన్ 6నెలల వరకు హోర్ముజ్‌ను మూసి ఉంచగలదని అమెరికా రక్షణ గూఢచార సంస్థ అంచనా వేసిందని.. దీనిపై అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్‌లో విస్తృత చర్చ జరిగిందని సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరికలకు దిగినట్టు చెబుతున్నారు. కాగా, ఇరాన్ అంతమైపోయినట్టేనని, ఇక అమెరికాకు అతిపెద్ద శత్రువు ర్యాడికల్ లెఫ్ట్, అసమర్థ డెమోక్రాటిక్ పార్టీయేనని ట్రంప్ మరో పోస్టులో వ్యాఖ్యానించారు.

### శత్రుదేశాల నౌకలు తప్ప అన్నీ వెళ్లొచ్చు

ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. తమ మౌలిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరిగినా తీవ్రస్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. "ఇరాన్‌కు చెందిన ఇంధన, విద్యుత్ వ్యవస్థలను శత్రువులు లక్ష్యంగా చేసుకుంటే... మేం పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలు, ఆ దేశ సంస్థలతో సంబంధమున్న అన్ని ఇంధన, ఐటీ, నీటిశుద్ధి(డీసాలినేషన్) మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తాం" అని పేర్కొంది. తమ దేశంలోని విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న వెంటనే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా మూసేస్తామని, తమ విద్యుత్ కేంద్రాలను పునర్నిర్మించే వరకు తెరవబోమని ఐఆర్‌జీసీ ప్రకటించింది. కాగా, తమ శత్రుదేశాల నౌకలు తప్ప, ఇతర దేశాల నౌకలను హోర్ముజ్ నుంచి అనుమతిస్తున్నామని.. ఇందుకోసం ఒక భద్రమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని ఐక్యరాజ్యసమితి ఇంటర్నేషనల్ మ్యారీటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి వెల్లడించారు.

### డీసాలినేషన్ ప్లాంట్లు అత్యంత కీలకం!

ఎడారి ప్రాంతాలైన గల్ఫ్ దేశాల్లో స్థానికంగా నీటి వనరులు చాలా తక్కువ. సముద్రపు నీటినే మంచినీటిగా మార్చుకుని(డీసాలినేషన్) తాగడానికి, ఇతర అవసరాలకు వినియోగిస్తారు. అందుకే డీసాలినేషన్ ప్లాంట్లు అత్యంత కీలకం. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తొలివారంలో ఇరాన్‌లోని ఒక డీసాలినేషన్ ప్లాంటుపై ఇజ్రాయెల్ దాడి చేసింది. ప్రతిగా బహ్రెయిన్‌లోని డీసాలినేషన్ ప్లాంటును ఇరాన్ డ్రోన్లతో ధ్వంసం చేసింది. దీనితో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. నీటిశుద్ధి ప్లాంట్ల జోలికి వెళ్లవద్దని అన్ని వర్గాల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. అయితే ఇరాన్ విద్యుత్ కేంద్రాలను పేల్చుస్తామని ట్రంప్ ప్రకటించడంతో... గల్ఫ్ దేశాల్లోని డీసాలినేషన్ ప్లాంట్లను నాశనం చేస్తామని ఇరాన్ హెచ్చరించింది.

### ఎఫ్-15 ఫైటర్‌ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ

హోర్ముజ్ దీవికి సమీపంలో దక్షిణ తీరం వద్ద శత్రువుల ఎఫ్-15 యుద్ధ విమానాన్ని కూల్చేశామని ఐఆర్‌జీసీ ప్రతినిధులను ఉటంకిస్తూ టెహ్రాన్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. ఈ మేరకు ఇన్‌ఫ్రారెడ్ ట్రాకింగ్ వ్యవస్థతో యుద్ధ విమానాన్ని గుర్తించి, క్షిపణితో దాడి చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే దీనిపై అమెరికా, ఇజ్రాయెల్ వైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా, ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధి, టెస్టింగ్, అసెంబ్లింగ్‌కు కీలకమైన 'కుక్ ఈ బర్జమాలి' క్షిపణి కేంద్రాన్ని పూర్తిగా ధ్వంసం చేశామని అమెరికా ఆదివారం వెల్లడించింది.

మిగతా 8లో...

# మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు

**కానీ.. పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోం..**
**బఫర్ జోన్ పేరుతో ప్రజలను బహిష్కరించొద్దు**
**మూసీని వికారాబాద్ నుంచి చివరిదాకా ప్రక్షాళన చేయాలి**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**హైదరాబాద్ సిటీ, మార్చి 22 మీడియా టుడే**



మూసీ నది ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ దాని పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే మాత్రం ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల ఇళ్లు కూల్చుతామంటే, మరోవైపు ఓ మంత్రి 1,400 ఇళ్లు మాత్రమేనని అసెంబ్లీలో అంటున్నారని, అసలు నిజం ఏదీ? ప్రజలు ఎవర్ని నమ్మాలని ప్రశ్నించారు. నార్సింగి ప్రాంతంలో పెద్ద నిర్మాణాలకు బఫర్ జోన్ వర్తించకపోతే, మధు పార్కు రిడ్జ్ వంటి భవనాలకు ఎలా వర్తిస్తోందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవం-వాస్తవాలు' అనే అంశంపై ఆదివారం బేగంపేటలోని ఓ హోటల్‌లో మహారాష్ట్ర సీఎం సలహాదారు, కేంద్ర జల వనరుల శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరామ్ శ్రీరామ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ ఎక్కడైనా ప్రాజెక్టులు చేపడితే ముందుగా నష్టపోయేవారికి పరిహారం అందిస్తారని, కానీ ఇక్కడ 'ముందు కూల్చి, తర్వాత ఇస్తా'మనే అన్యాయమైన విధానం కనిపిస్తోందన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5 వేల కోట్లు అవుతుందని చెప్పి, కొన్ని రోజుల్లోనే రూ.7 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. మూసీ పునరుజ్జీవం కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. మూసీ వికారాబాద్ జిల్లాలో ప్రారంభమై నల్గొండ, సూర్యాపేట జిల్లాల గుండా ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తుందని, నది పుట్టుక నుంచి చివరి వరకు ప్రక్షాళన చేయాలని సూచించారు. ఇది ఒక ప్రాజెక్ట్ మాత్ర మే కాదని, మన భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. మన ఆరోగ్యానికి, రైతుల జీవనానికి, తెలంగాణ అభివృద్ధికి అత్యవసరమని చెప్పారు. అమెరికాలోని షికాగో నగరంలో సరస్సులు, న్యూయార్క్-న్యూజెర్సీ మధ్య ప్రవహించే నదులు, ఇంగ్లండ్‌లో మాంచెస్టర్ ప్రాంతంలోని నదులు, లండన్‌లోని థేమ్స్, పారి?సలోని సీన్ వంటి నదుల పక్కనే అభివృద్ధి జరిగిందని, వాటి పక్కనే భవనాలు ఉన్నాయని, పర్యాటక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. అక్కడ బఫర్ జోన్ పేరుతో ప్రజలను బహిష్కరించలేదని చెప్పారు.

# ఆగమశాస్త్రానుసారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల నిర్వహణ



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ సహజత్వానికి ఏమాత్రం భంగం కలగకుండా అభివృద్ధి పనులు పూర్తిగా ఆగమ శాస్త్రానుసారం చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో పాటు మంత్రులు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనుల నిర్వహణ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి, అందుకు సంబంధించిన అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని పుష్కర ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులు జరగాలని చెప్పారు. 2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరగాలని సూచించారు. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు కూడా ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, బలరాం నాయక్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# న్యాయం కావాలి

**భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్.**

**హైదరాబాద్ : మార్చి 22**

విలేకరుల సమావేశంలో సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నానని, ఇది నేనే కాదు అందరూ కూడా అడగాల్సిన ప్రశ్నఅని, ఎందుకంటే మనం మోసపోతున్నాం. హౌస్ టాక్స్ ఇంటి పన్ను విషయంలో ప్రభుత్వం ప్రజలని మోసం చేస్తుందన్నారు. అంటే ఇప్పుడు మనకు గవర్నమెంట్ నల్ల నీళ్లు ఇస్తుంది కాబట్టి నల్ల టాక్స్, నల్లబిల్లు కట్టాల్సిందే. కరెంటు కూడా ఇస్తున్నారు కాబట్టి కరెంటు బిల్లు కట్టవలసిందే, పొద్దున్నే చెత్త వాడు వచ్చి చెత్త తీసుకెళ్తాడు, కాబట్టి చెత్త కూడా బిల్లు కట్టొచ్చు అది శీని కానీ, మన ఇంటికి గవర్నమెంట్ ఏం చేస్తుందని ప్రతి సంవత్సరం



ఇంటి టాక్స్ కట్టాలి. ల్యాండ్, స్థలం కొనుక్కునేటప్పుడు రిజిస్ట్రేషన్ చేసు కోవడానికి పైసలు కట్టి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నాము. ఇల్లు కట్టుకునేటప్పుడే పర్మిషన్ల కోసం అని చాలా పైసలు కడుతున్నాము. ఒకవేళ ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ వేస్తే దానికి తగ్గట్టుగా పర్మిషన్ తీసుకుని అమౌంట్ కడుతూనే ఉన్నాము. అయినప్పటికీ కూడా ప్రభుత్వం ఏమి చేస్తుందని మనం సంవత్సరానికి ఒకసారి ఇంటి టాక్స్ కట్టాలి. మనదేమైనా రాచరికమా, ప్రజాస్వామ్యమా, పరాయి పాలనలో ఉన్నట్టు అనిపించట్లేదా అని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ ప్రశ్నించారు .కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రతీ ఒక్కరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిందిగా నేను కోరుతున్నానని, ప్రభుత్వాశీ కూడా ఈ ఇంటి టాక్స్ ను తీసేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నానన్నారు.

# నర్మెట్టలో సిఎం సభకు భారీగా తరలిన "మానకొండూర్" రైతులు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 22 :**

నర్మెట్టలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు తరలి వెళ్లారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భం గా ఆదివారం నిర్వహించే సీఎం బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతుల సమీకరణకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను ఏర్పాట్లు చేసింది. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే ప్రారంభోత్సవం, బహిరంగ సభలో పాల్గొనేందుకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశం మేరకు మానకొండూర్ మండలం నుంచి చెంజర్ల, ఖాదర్‌గూడెంగంగిపల్లి,అన్నారం, మానకొండూర్, వెల్ది ఉటూర్,ఈదులగట్టెపల్లి, గట్టుదుద్దెనపల్లి గ్రామాల రైతులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. అలాగే శంకరపట్నం మండలం నుంచితాడికల్, మొలంగూర్, అంబాలపూర్, మెట్‌పల్లి, గద్దపాక, కాచాపూర్, ఆముదాలపల్లి, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల రైతులు,తిమ్మాపూర్ మండలం నుంచి అల్గునూర్, మన్నెంపల్లి, పోలం పల్లి, మొగిలిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, నుస్తులాపూర్, రేణికుంట గ్రామాల రైతులు,గన్నేరువరం మండలం నుంచి పారువెల్ల, ఖాసీంపేట, మైలారం, మాదాపూర్, హనుమాజిపల్లి, గోపాలపూర్, జంగపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల రైతులు, బెజ్జంకి మండలం నుంచి బెజ్జంకి, వడ్లూరు, తోటపల్లి, కల్లేపల్లి గ్రామాల రైతులు,ఇల్లంతకుంట మండలం నుంచి వల్లంపట్ల, పెద్ద లింగాపూర్, గాలిపెల్లి, ఇల్లంతకుంట గ్రామాల నుంచి రైతులు తరలి వెళ్లారు. ఆర్టీసీ బస్సుల్లో రైతుల తరలింపును ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షించారు.

# ఈనెల 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాం

**జీవన్ రెడ్డి -అభిమానులు శ్రేయోభిలాషులతో సమావేశం ఆ తర్వాత పార్టీ సభ్యత్వానికి రాజీనామా**

**ప్రస్తుత పరిస్థితులు కాంగ్రెస్ లో కొనసాగేల లేవు - నాలుగు దశాబ్దాలుగా ఉన్న అనుబంధం తెంచుకోవాలంటే బాధనిపిస్తుంది**

**పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శాసనమండలిలో ఒంటరిగా పోరాడా**

**నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు - పార్టీని ఫిరాయిపు దారులు నడిపిస్తున్నారు**

**జగిత్యాల మీడియా టుడే- మార్చు 22**

జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్లో విలేకరులతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ25 న అభిమానులు..శ్రేయోభిలాషులతో సమావేశం.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తా..నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం బాధాకరమైన విషయం.శాసన మండలిలో ఒంటరి పోరాటం చేసిన.. అధికారంలో ఉన్న ప్రజల పక్షం నిలబడి పోరాటం చేశా.తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యం తో తెలంగాణ రాష్ట్రం పై తీవ్ర ప్రభావశీ నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగటం సాధ్యం కాదు అని అభిప్రాయానికి వచాను..అది నుండి ప్రజల పక్షం నిలబడిఅధికార పార్టీ లో ఉండి కూడా పోరాటం చేసిన.ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేకర్ రెడ్డి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లిస్తామని హామీ ఇచి, జగిత్యాలలో అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని మంత్రి గా ఉండి కూడా ధర్నా చేసిన అని గుర్తు చేసిన.ఎలెక్ట్రిసిటీ అదనపు బిల్లు ఉపసంహరించాలని ఎమ్మెల్సీగా ఉండి కూడా ఉద్యమించిన.నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో శ్రీధర్ బాబుతో అనుబంధం తో మాట్లాడారు.నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు..పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సూచించాను.ప్రతిపక్ష పార్టీ గా దశాబ్ద కాలంగా పని చేసి, అధికారం వచ్చిన తర్వాత మా హక్కులు కాలారాస్తుంటే ఎంతకాలం భరించాలి. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు దారులు పార్టీ నీ నడిపిస్తున్నారు. రాజకీయమే గౌరవం కోసం.. ఆ గౌరవం లేకపోవడంతో పార్టీ లో కొనసాగటం వల్ల ప్రయోజనం ఏమిటి..నా పరిస్థితి వివరించిన తర్వాత శ్రీధర్ బాబు కూడా సమాధానం చెప్పలేకపోయారు.జగిత్యాలలో కాంగ్రెసు ను ఐక్యంగా నిలపడానికి ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు అండగా నిలవడంతో ఈ స్థాయిలో ఎదిగిన.టీడీపీ పాలనలో సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.2014 లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాం.ఓడిన ఎన్నడూ నాకు ఓటమి అనే భావన రాకుండా..కార్యకర్తలు.. అభిమానులు..మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేసిన.ప్రత్యర్థి పై పోరాటం చేయటం. ..సహజం కానీసొంత పార్టీ పై పోరాటం



చేయటం ఎంత బాధాకరం. .మున్సిపల్ ఎన్నికల్లో నేను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు వచ్చిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేయలేకపోయిన..కాంగ్రెస్ లో కొనసాగటం సరి కాదని, వైదొలగాలని అభిప్రాయానికి వచ్చిన.25 న స్థానిక బండారి గార్డెన్ లో రాజకీయ సహచరులు, అభిమానులు, శ్రేయోభిలాశులతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం.. రాష్ట్ర నాయకత్వం అధిష్టానం పై నెట్టివేస్తున్నారు.నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే పాత్ర సైతం ఉంది..తెలంగాణకు ఆధారం ప్రాణహిత నది.ప్రాణహిత నీరు వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకోవాలని తుమ్మడి హేట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.ఆదిలాబాద్ నుండి రంగారెడ్డి వరకు త్రాగు నీరు, సాగు నీరు పారిశ్రామిక అవసరాలకు ఆధారం ప్రాణహిత..తుమ్మడి హేట్టి జాప్యం తో ఉత్తర తెలంగాణ కరువు తలెత్తే ప్రమాదం ఉంది.ఇంత వరకు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టడం లేదు..కాంట్రాక్టర్ మరమాతు పనులు చేపట్టకపోతే ప్రభుత్వమే చేపట్టి, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు..తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం ఎన్నికల్లో మేనిఫెస్టో లో పేర్కొన్నారు.ప్రజాహిత అంశాలు విస్మరించడం ఎంత వరకు సమంజసం.రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ప్రభావం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది.మంత్రిగా నాకు అర్హత ఉంది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా..మండలి లో ఒంటరి పోరు చేసిన..రేవంత్ రెడ్డి.. భట్టి విక్రమార్క లా నేను నా స్థాయిలో పోరాటం చేసిన.నా సంయమనానికి పరిమితి ఉండదా..ప్రజాస్వామ్యంలో నా స్వేచకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్న.. 25 నా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాం. .జగిత్యాల తో నా అనుబంధం ఎవరు తెంచలేరు.. నా చివరి శ్వాస వరకు జగిత్యాల తో అనుబంధం కొనసాగుతుంది. అని అన్నారు

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి**

**అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క, అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.

# వీరశైవ సమాజ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**జగిత్యాల మీడియా టుడే- మార్చి 22**

జగిత్యాల పట్టణంలోని ఈశా స్కూల్ సమావేశ మందిరంలో వీరశైవ సమాజ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వీరశైవ సమాజ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని బసవేశ్వరుని సిద్ధాంతాలు మన భారత రాజ్యాంగానికి ప్రతీక అని అన్నారు..మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి మాట్లాడుతూ వీరశైవ సమాజానికి కావలసిన వనరులను మున్సిపల్ పక్షాన సమకూరుస్తామని హామీ ఇచ్చారు. గౌరవాధ్యక్షులుగా మూలస్తం శివకుమార్, అధ్యక్షుడిగా శ్రీ కంది కైలాసం, ప్రధాన కార్యదర్శి హద్దునూరి నాగేంద్రం, ఉపాధ్యక్షులు సూరం వీరన్న, గుంటి నిరంజన్, కోశాధికారి సిద్ధాంతి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఊడే అవంతిక, అంగడి మఠం చరణ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గాజుల మహేష్, ముఖ్య సలహాదారుడు క్యాతం మహేందర్, కార్యవర్గ సభ్యులు నేరెళ్ల వెంకట్ ప్రమాణస్వీకారం చేశారు. వీరశైవ సమాజ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి వీరశైవ కుటుంబం నుండి కౌన్సిలర్లు గా గెలుపొందిన మూలస్తం లావణ్య మరియు అల్లిపూర్ గ్రామ ఉపసర్పంచ్ వినయ్ కుమార్, మరియు వివిధ వార్డుల కౌన్సిలర్లు వీరశైవ సమాజ కుటుంబ సభ్యులు హాజరయ్యారు

# రైతు ఉత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- రైతు భరోసా నిధుల విడుదలపై ఆనందం**

**- రైతు నేస్తం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన ప్రజాప్రతినిధులు, రైతులు**



**మణుగూరు, మార్చి 22(మీడియా టుడే):** మణుగూరు మండలంలోని గుట్టమల్లారం రైతు వేదికలో ఆదివారం రైతు నేస్తం కార్యక్రమాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం రైతులు, స్థానిక నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతుల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని వారు అభినందనలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, తిర్లాపురం సర్పంచ్ పాయం చిట్టెమ్మ, విప్పాలసింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, వైస్ సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, రైతు సంఘ ప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, మార్చి 23, 2026

## మధుర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సుడిగాలి పర్యటన

**అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం**

**భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి - అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి అర్థిక సహాయం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 22 :** గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన యాళ్ల హరేందర్ రెడ్డి గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 వ. విద్యాసంవత్సరం లో 10 వ, తరగతి చదువుకున్నాడు అనారోగ్యంతో మృతిచెందగా 10 వ, తరగతి చదివినప్పటి బాల్య మిత్రులు ఈ విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 19.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు ఈ ఆర్థిక సహాయం లో తిప్పారపు నాగరాజు, చిలుముల రవీందర్, తోట శ్రీనివాస్, కలికోట బ్రహ్మం, దామర శ్రీనివాస్,,రాయమల్లు, భిక్షపతి, నిర్మల, విమల , వెంకటేశం పాల్గొన్నారు

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 22, 2026:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు కాంగ్రెస్ బడ్జెట్ నిరాశలు

**బీసీలకు హామీలు,కేటాయింపులు మాత్రం కేవలం 3.86% -ఎస్సీ, ఎస్టీ వర్గాలపై 50% పైగా కోతలు,ఇది ద్రోహం కాదు మరి ఏమిటి**

**4.5 లక్షల ఇళ్ల హామీ వాస్తవం కాగితాలపై మాత్రమే- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు మాటల్లోనే,బడ్జెట్‌లో జాడ లేదు**

**రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల అప్పులు,అభివృద్ధి ఎక్కడ- ప్రజల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలు ఎక్కువ**

**కాంగ్రెస్ బడ్జెట్ ఒక అంకెల గారడీ,ప్రజలను వంచించే 'పరాభవ బడ్జెట్' - ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : తెలంగాణ ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూసిన 2026--27 వార్షిక బడ్జెట్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ బడ్జెట్‌ను "కాకి లెక్కల బడ్జెట్"గా అభివర్ణిస్తూ, ఇది ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం అంకెల గారడీతో ప్రజలను మోసం చేసే ప్రయత్నమని తీవ్రంగా విమర్శించింది. రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటూ, అప్పుల ఊబిలోకి నెట్టే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నదని ఆదివారం ఉదయం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "ఎస్సీ సంక్షేమం కోసం గత సంవత్సరం 40,232 కోట్ల రూపాయలు ఈసారి 11,784 కోట్ల రూపాయలు (70% భారీ కోత). ఎస్టీ సంక్షేమం: 17,169 కోట్ల రూపాయలు 7,937 కోట్ల రూపాయలు (54% కోత). బీసీ సంక్షేమం: 42% రిజర్వేషన్ల హామీ ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో కేటాయింపు కేవలం 3.86% మాత్రమే. ఈ కోతలు సామాజిక న్యాయాన్ని తారుమారు చేస్తూ, వర్గాల అభివృద్ధి అవకాశాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. ఆర్థిక శాఖకు కేటాయించిన 60,438 కోట్ల రూపాయల లో 99.6% నిధులు పాత అప్పుల వడ్డీలు, జీతాలకు మాత్రమే వెళ్తున్నాయి. కొత్త అభివృద్ధి, మౌలిక వసతుల కోసం పైసా కూడా కేటాయించబడలేదు. రైతు భరోసా కింద 15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో పాత లెక్కలనే చూపించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇవ్వాల్సిన 12,000 వేల రూపాయలు భృతి ఊసే లేదు. నిరుద్యోగ భృతి హామీ గాలిలో కలిసిపోయింది. గురుకులాల దుస్థితి, విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో 2.80 లక్షల కోట్ల రూపాయలు అప్పుతో కాళేశ్వరం, సీతారామ, మిషన్ భగీరథ, మెడికల్ కాలేజీలు, సెక్రటేరియట్ వంటి శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి, ప్రజలకు ప్రయోజనం లేకుండా ఖర్చు చేసింది. సీతారామ ప్రాజెక్టు: 90% పనులు పూర్తయినా, మిగిలిన పనులకు నిధులు కేటాయించకపోవడం రైతాంగాన్ని నిరాశలోకి నెట్టింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, సీతారామ ప్రాజెక్టు, కొత్తగూడెం జిల్లా ఎర్త్ యూనివర్సిటీ నిధులు సాధించలేకపోవడం సిగ్గుచేటు. 2025-26 సంవత్సరం లో 3,04,965 కోట్ల రూపాయలు; 2026-27 సంవత్సరం లో 3,24,234 కోట్ల రూపాయలు. కేవలం 6.3% మాత్రమే రాష్ట్ర అవసరాలకు తగినంత కాదు. గృహ నిర్మాణం, ఉపాధి హామీలు పెద్దగా ప్రకటించబడ్డప్పటికీ, వాటి అమలుకు తగిన నిధుల పంపిణీ లేదు. రాజకీయ ప్రకటనలు, అంకెల ఆటలపై ఎక్కువ దృష్టి; మౌలిక వసతులు, సంక్షేమం, ఉపాధి వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం లేదు.నిధుల మళ్లింపు, సింగరేణి ఫండ్స్ డైవర్షన్, భూముల తాకట్టుపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళికలకు పునరుద్ధరించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, తెలంగాణ సంపదను ఢిల్లీకి పంపే విధానాన్ని ఆపి, రాష్ట్రాభివృద్ధికి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం రూపొందించాలనీ బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. అలానే బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, సమానత్వం, ప్రాంతీయ అభివృద్ధి కోసం నిలబడుతుంది. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకమై, తమ హక్కుల కోసం, తమ అభివృద్ధి కోసం పోరాడాలని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నాం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, సీనియర్ నాయకులు ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు బంక మల్లయ్య, గుండ్లపల్లి శేషగిరిరావు, బలుసు మురళి కృష్ణ, మొహమ్మద్ రఫీ, బురాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం - 60 రోజుల్లో అమలు చేయాలి.**

**నిజమైన ఉద్యమకారులను గుర్తించుటకు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) జిల్లా నాయకులు - కొరకొప్పు రామారావు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ ఉద్యమకారుల పాత్ర ఎన్నటికీ మరువలేనిదనీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు కొరకొప్పు రామారావు అన్నారు. ఈ సందర్భంగా కొరకొప్పు రామారావు మాట్లాడుతూ, ఉద్యోగులు ,విద్యార్థులు, ప్రజలు, ప్రజాసంఘాలు ,స్వచ్ఛందంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామనీ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఎందరో విద్యార్థుల మీద, ఉద్యోగుల మీద , ఉద్యమకారుల మీద,పోలీస్ కేసులు నమోదై, చివరకు1200 మంది విద్యార్థుల బలిదానంతో 2014 జూన్ 2వ తారీకు నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రశీ ఏర్పాటు చేయబడిందనీ అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమకారులను,తమ ప్రాణాలను ప్రణంగా పెట్టిన అమరవీరుల కుటుంబాలను ,ఉద్యమకారులను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తించి, 60 రోజుల్లో 250 గజాలు ఇళ్ల స్థలాలు, నెలకు 25 వేల పెన్షన్ సదుపాయం, హెల్త్ కార్డులు,బస్సుల్లో, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) డిమాండ్లు 1. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించుటకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కోదండరాం గారి నాయకత్వంలో ఒక కమిటీని నియమించాలి. 2.పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్ మరియు బైండ్ వర్ కేసులు గలవారు అర్హులు. 3.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇండ్ల స్థలాలను ఇవ్వాలి. 4.తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యశీ కల్పించాలి. 5 .తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బస్సుల్లో, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి. 6..తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,10 లక్షల వరకు జీవిత బీమా కల్పించాలి. 7.అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. 8.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలర్పించిన అమరవీరులకు 50 లక్షల ఆర్థిక సాయం అందిశీచాలి.9.జార్ఖండ్ రాష్ట్ర తరహాలో అమరవీరుల కుటుంబాలను, మరియు ఉద్యమకారుల కుటుం బాలను ఆదుకొనుట రాష్ట్ర ప్రభుత్వం 10వేల కోట్ల బడ్జెట్ తో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి. 10.2001 నుండి 2014 వ సంవత్సరశీ వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని మాత్రమే అర్హులుగా గుర్తించాలి. తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోండి. తెలంగాణ రాష్ట్ర రుణం తీర్చుకోండి.

## నర్మెట్టకు భారీగా తరలిన "మానకొండూర్" రైతులు

**నర్మెట్టలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు**

**మానకొండూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు తరలి వెళ్లారు.**




**మానకొండూర్ మార్చి 22( మీడియా టుడే )**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భం గా ఆదివారం నిర్వహించిన్న సీఎం బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతుల సమీకరణకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను ఏర్పాట్లు చేసింది.వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే ప్రారంభోత్సవం, బహిరంగ సభలో పాల్గొనేందుకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశం మేరకు మానకొండూర్ మండలం నుంచి చెంజర్ల, ఖాదర్‌గూడెం గంగిపల్లి,అన్నారం, మానకొండూర్, వెల్ది ఊటూర్, ఈదులగట్టెపల్లి, గట్టుదుద్దెనపల్లి గ్రామాల రైతులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు.అలాగే శంకరపట్నం మండలం నుంచి తాడికల్, మొలంగూర్, అంబాలపూర్, మెట్‌పల్లి, గద్దపాక, కాచాపూర్, ఆముదాలపల్లి, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల రైతులు,తిమ్మాపూర్ మండలం నుంచి అల్గునూర్, మన్నెంపల్లి, పోలం పల్లి, మొగిలిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, నుస్తులాపూర్, రేణికుంట గ్రామాల రైతులు,గన్నేరువరం మండలం నుంచి పారువెల్ల, ఖాసీంపేట, మైలారం, మాదాపూర్, హనుమాజిపల్లి, గోపాలపూర్, జంగపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల రైతులు, బెజ్జంకి మండలం నుంచి బెజ్జంకి, వడ్లూరు, తోటపల్లి, కల్లేపల్లి గ్రామాల రైతులు,ఇల్లంతకుంట మండలం నుంచి వల్లంపట్ల, పెద్ద లింగాపూర్, గాలిపెల్లి, ఇల్లంతకుంట గ్రామాల నుంచి రైతులు తరలి వెళ్లారు.ఆర్టీసీ బస్సుల్లో రైతుల తరలింపును ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షించారు.

# కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో విజయవంతంగా కుక్కకి వెన్నెముక సర్జరీ

**-అభినందించిన పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా.బి.యస్.రాయుడు**



**కోదాడ, మార్చి 22 (మీడియా టుడే)-:** ఆర్తోపెడిక్ సర్జరీ అంటేనే క్లిష్టమైనది, అందులోనూ విరిగిన వెన్నెముక సర్జరీ మరింత సంక్లిష్టం , చెబితే విని కదలకుండా పడుండే మనుష్యుల్లోనే ఇలాఅనుకుంటే నోరులేని మూగజీవానికి విరిగిన వెన్నెముక అతికించడానికి సర్జరీ అంటే ప్రత్యేకమైన అరుదైన విషయం అని చెప్పాల్సిందే. అది వెన్నుముకైనా సరే వెన్ను చూపకుండా ఎప్పటిలానే ఈ సర్జరీకి సైతం స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎ ి.పెంటయ్య సాహసం చేయడం ఒక ఎత్తైతే , ఆధునిక కమర్షియల్ యుగంలో నిత్యం బిజీగా ఉండే స్థానిక అర్తోపెడిక్ సర్జన్ డా.చంద్రమోహన్ పిలిచిన వెంటనే హాజరై సేవాద్రక్పదంతో సర్జరీలో పాల్గొనడం , నాది, నేను , నేనే అని బావించే ఈకాలంలో అడిగిన వెంటనే తను స్వంత శుభకార్యం పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ కావలసిన శస్త్రచికిత్సా పరికరాలను హైదరాబాద్ నుండి పంపించిన మిత్రుడు డా.మేళ్ళచెర్వు కిరణ్ - శ్రీ పి వి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, హైదరాబాద్ సర్జరీ విభాగం అధిపతి డా. రాధాకృష్ణ మరియు గన్నవరం పశువైద్యకళాశాల ప్రొఫెషర్ డా. రవి, సాంకేతిక సహకారం, మరో స్థానిక అర్తోపెడిక్ సర్జన్ , డా. జనార్ధన్ మరియు రిటైర్డ్ సర్జన్స్ సలహాలు ఇలా నిపుణుల సహకారంతో క్లిష్టమైన కుక్క వెన్నెముక సర్జరీ కోదాడలో విజయవంతంగా నిర్వహించిన విషయం శాఖ గ్రూప్‌లో ఫోటోల ద్వారా తెలుసుకున్న పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా.బి.యస్.రాయుడు ప్రత్యేకంగా ఫోన్ చేసి అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.పెంటయ్యని అభినందిస్తూ అర్తోపెడిక్ సర్జన్ డా. చంద్రమోహన్ సహకారం వెలకట్టలేనిదని ప్రశంసించడం మరో ప్రత్యేకమైన విశేషం. వివరాల్లోకి వెలితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , ఎన్టీఆర్ కృష్ణా జిల్లా నందిగామ వాస్తవ్యులు , శామ్యూల్ అనే జంతు ప్రేమికుడి పెంపుడు కుక్కకి మోటారు బైక్ తగిలి నడుము విరిగి వెనుక కాళ్ళు చచ్చుపడిపోయి నడవలేని స్థితిలోకి వెళ్ళింది. తెలిసిన వారి ద్వారా కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో మెరుగైన చికిత్స అందిస్తారని తెలుసుకొని కుక్కని కోదాడ తీసుకు వచ్చారు. కుక్కను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.పెంటయ్య నడుముకి దెబ్బ గట్టిగా తలడంతో వెన్నుపూసలోని ఎముకలు విరిగినట్లు గుర్తించారు. వెన్నెముక దెబ్బతినడం వలన వెనుక కాళ్ళకు సరఫరా ఉన్న నరాలు చచ్చుబడి స్పర్శ తగ్గడం తో కాళ్ళు లేవలేకపోవడం గుర్తించారు. అత్యంత క్లిష్టమైన వెన్నెముక సర్జరీ మాత్రమే కుక్కకి ఉపశమనం ఇస్తుందని అది కూడా ఎంతవరకు విజయవంతం అవుతుందో చెప్పలేమని తెలిపారు. రెండు రాష్ట్రాలలోని పశువైద్య యునివర్సిటీ సర్జరీ విభాగాల లో సలహాలు అడిగినా అందరూ అదే సమాదానం చెప్పారు. హైదరాబాద్ ప్రైవేట్ పశు వైద్యశాలకి వెళ్తే లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు.ఇవన్నీ విచారించిన యజమాని , ప్రేమతో పెంచుకున్న పెంపుడు జంతువు బాధను చూడలేక తన కుక్కకి ఇక్కడే శస్త్ర చికిత్స చేయాలని పట్టుబట్టడంతో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి.పెంటయ్య రెండు రాష్ట్రాలలోని నిపుణుల సాంకేతిక సహకారం మరియు మిత్రుల ద్వారా సర్జరీ పనిముట్ల సేకరణ చేసి స్థానిక అర్తోపెడిక్ సర్జన్ డా.చంద్రమోహన్ సహకారంతో కుక్క వెన్నుముక సర్జరీ నిర్వహించారు. వెన్నెముక పలుచోట్ల విరగడంతో దానిని అతికించడానికి మూడు రాడ్లు , రెండు ప్లేట్లు వేసి అతికించి మరలా ఇవన్నీ కలిపి సర్క్లేజ్ వైరుతో బిగించి వెన్నెముక కదలకుండా అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. పక్క రాష్ట్రం నుండి కుక్కను వైద్యం కోసం కోదాడకు తీసుకు వచ్చినప్పటికీ , ఇదే రోజు గర్భాశం మెలిక పడి ఈనాలేకపోతున్న గొర్రెకి సిజేరియన్ చేసి తల్లిని పిల్లను బతికించి , మరో కుక్కకి విరిగిన కాలుకి ఆపరేషన్ ద్వారా ఎముకలను అతికించి జిల్లాలోని పలు మండలాల నుండి వైద్యం కోసం వచ్చిన ఎన్నో కేసులతో పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ ఎంతో మంది నిపుణులతో సంప్రదించి , కావలసిన పనిముట్లను సేకరించి , స్థానిక అర్తోపెడిక్ సర్జన్ ని పిలుచుకొని తమ పెంపుడు కుక్కకి అరుదైన వెన్నెముక సర్జరీ విజయ వంతంగా నిర్వహించి తమ కుటుంబంలో సంతోషాన్ని నింపిన అసిస్టెంట్ డైరెక్టర్ కి యజమాని ధన్యవాదాలు తెలిపారు .శస్త్ర చికిత్స లో కట్టకోమ్ముగుడెం పశువైద్యాదికారి డా. బి.శ్రీనివాస్ సిబ్బంది రాజు, చంద్రకళ, రాజేష్ పాల్గొనారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా

# ప్రభుత్వం పని చేస్తుంది

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 22, 2026:**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 200 కోట్ల రూపాయల అంచనా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 8, 9 వార్డులలో 13 లక్షల రూపాయలతో సి సి రహదారి నిర్మించడం జరిగిందని, శ్రీనివాస గార్డెన్ నుండి అమ్మ గార్డెన్ వరకు 1 కోటి 80 లక్షల రూపాయలతో హైమాస్ లైట్ల ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 30 రోజులలో నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో 51 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారులు నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా 32 కోట్ల రూపాయల వ్యయంతో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రహదారులు, మురుగు కాలువలు, లైటింగ్, త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంటర్నల్ పైప్ లైన్ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి మున్సి పాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని, మున్సిపల్ పరిధిలోని ఒక్కొక్క వార్డులో దాదాపు 2 కోట్ల రూపాయల పనులు కొనసాగు తున్నాయని తెలిపారు. క్యాతనపల్లి, చెన్నూర్, మందమర్రి మున్సిపాలిటీలలోని అన్ని వార్డులలో అమృత్ పథకం క్రింద త్రాగునీటిని అందించడం జరుగుతుందని, డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 24 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన సిసి రహదారి ప్రారంభించడం జరిగిందని, 60 లక్షల రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 40 హైమాస్ లైట్లను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయని, అమృత్ పథకం పనులను 6 నెలలలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకు ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 2 కోట్ల 9 లక్షల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని, 3 నెలలలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్యాతనపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, ఓపెన్ జిమ్, కుర్మపల్లి శివారులో రైలింగ్, చే లింక్, ఫెన్సింగ్, బోటింగ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా అధికారుల సమన్వయంతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం బోర్ వెల్స్, హైమాస్ లైట్లు ఏర్పాటు దిశగా కృషి చేస్తామని తెలిపారు. సి సి రోడ్డు, 2 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం కింద చర్యలు తీసుకోవడంతో పాటు ఊరు మందమర్రిలో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు 2 కోట్ల 31 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో పనులు చేపట్టి 20 శాతం పూర్తి చేయబడి మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా సోలార్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లు తగ్గించడంతోపాటు ప్రజలకు ఉపయోగకరమైన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 21 సోలార్ హైమాస్ లైట్లు మంజూరు చేయబడి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శు ద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటి కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతిపక్షాలు నిర్వర్తించే బాధ్యతను కవితక్క బుజాన వేసుకొని ప్రభుత్వం పోరాడుతుంది

**ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం**

**కవితక్క పోరాట ఫలితమే..**

**నెల రోజులలో ఈ రాష్టంలో కవితక్క నాయకత్వంలో**

**నూతన రాజకీయ శక్తి రబోతుంది.**

**మహిళలకు యువతకు జాగృతిలో ప్రాధాన్యత ఉంటుంది.**

**గుంజపడుగు హరిప్రసాద్**

**జిల్లా అధ్యక్షుడుతెలంగాణ జాగృతి.**



**కరీంనగర్ మార్చి 22 మీడియా టుడే:**

తెలంగాణ జాగృతిలో కరీంనగర్ కు చెందిన మల్లపూర్తి రేణుక సాయిలు, కారెంగుల నాగరాజు కవితక్క నాయకత్వంలో పనిచేస్తాయని జాగృతి చేరినారు వారికి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి జాగృతి లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో 2500/- రూపాయల ఊసే లేదని, విద్యార్థులకు ఇస్తామని చెప్పిన ఎలక్ట్రానిక్ వాహనం కూడ మరిచి పోయారని, అదేవిధంగా మహిళలకు తులం బంగారం కూడ మరిచిపోయారని. మొన్న అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది కేవలం ఫేకు బడ్జెట్ అని ఇందులో కొత్తగా ఒక్క రూపాయి కూడ పెంచాలేదు గత సంవత్సరం చూపిన లెక్కలు మాత్రమే ఈ సంవత్సరం బడ్జెట్ లో చదివారే తప్ప ప్రభుత్వం కొత్తగా పొందుపరిచింది కానీ అధనంగా బడ్జెట్ కేటాయింపులు చేసింది కానీ లేవని వారు అన్నారు.రాష్టంలో అధికారంలో ఉన్నది పేదల ప్రభుత్వం కాదు. ఇది పూర్తిగా బడా బాబులకు కొమ్ము కాసే ప్రభుత్వం అనేది వెలుగుమట్ల సంఘటనతో ద్వారా తేలిపోయిందని. కవితక్క పోరాట ఫలితంమే ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగింది. ఈ రాష్టంలో ప్రతిపక్షాలు నిర్వర్తించే బాధ్యతను కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతి బుజాన వేసుకొని ఈ రాష్టంలో ఉన్న పేదల పక్షాన ప్రభుత్వం పైన కవితక్క పోరాటం చేస్తుందని వచ్చే అతికొద్ది రోజులలో తెలంగాణ రాష్టంలో ఉన్న ప్రజల గొంతుకగా కవితక్క నాయకత్వంలో నూతన రాజకీయ శక్తి రాబోతుందని ఇప్పటికే చాలా మంది మహిళలు యువత కవితక్క నాయకత్వంలో పట్ల భరోసాతో జాగృతిలో చేరుతున్నారని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ఏఐటీయూసీ

**కార్మికుల సమస్యలు పరిష్కరించటంలేదు**

**ఐఎన్‌టి యు సి దేవి భూమయ్య కాంపల్లి సమ్మయ్య**



**మందమర్రి / మీడియా టుడే మార్చి 22, 2026:**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ ఏ ఒక్క కార్మికుల డిమాండ్ ను పరిష్కరించలేక పోయిందని ఐఎన్టీయూసీ నాయకులు దేవి భూమయ్య కాంపల్లి సమ్మయ్య ఆరోపించారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ గుర్తింపు సంఘం గా ఎన్నికైన ఏఐటీయూసీ యాజమాన్యంతో కుమ్మక్కై సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవకాశం ఉన్నటువంటి స్ట్రక్చర్ మీటింగులను బహిష్కరించి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. సమస్యలు పరిష్కరించలేని ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ సంఘం మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడటం లేదని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నాయకులు జనక్ ప్రసాద్ ప్రభుత్వంతో మరియు సీఎన్ఎండి అధికారులతో చర్చలు జరిపి 35 సంవత్సరాలు ఉన్న సర్వీసు ఏజ్ ను 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మూసి ఉన్న నైనీ బ్లాకు బొగ్గు గనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపెన్ చేసిందని అన్నారు. గుర్తింపు సంఘం అయినటువంటి ఏఐటీయూసీ ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పట్టించుకుని స్ట్రక్చర్ మీటింగ్లో పాల్గొని మెడికల్ బోర్డు నిర్వహణ పై దృష్టి సారించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఏ భూమయ్య చీఫ్ ఆర్గనైజర్ నరేందర్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై సత్యనారాయణ ఆర్ శ్రీనివాస్ ఓదేలు పిట్ సెక్రటరీలు సుధాకర్ తిరుపతి సాంబయ్య బాపు కన్నయ్య కిషోర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్‌లో ప్రపంచ జలదినోత్సవం

**-జలమే మానవ జీవనానికి ఆధారం- భావితరాల కోసం నీటిని సంరక్షిద్దాం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మార్చి 22 :**
కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆదివారం మేరా యువభారత్ సిద్దిపేట మరియు సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి హాజరై నీటి పొదుపు పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేపించి ఆమె మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం నీటిని సంరక్షించడం ప్రాముఖ్యత గురించి ప్రజల్లో విద్యార్థుల్లో అవగాహన చేసేందుకు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు . మీరు విద్యార్థులుగా వసతి గృహంలో నీటిని విద్యుత్తును ఆదా చేయాలని ఆమె అన్నారు . నీరు ఆవిరి అయిపోతుంది అడుగంటి పోతుంది నీటిని వృధా చేయవద్దని ఆమె పేర్కొన్నారు ఇళ్లల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు . నీటిని కాపాడేందుకు మనందరం కృషి చేద్దామని అన్నారు . సామాజిక ఆర్థిక వృద్ధి ఎక్కువ నీటిపైనే ఆధారపడి ఉంటుందని త్రాగునీరు మానవ ఆరోగ్యానికి శ్రేయస్సుకు చాలా అవసరమని పోషకాహారం గాలి మానవజాతికి ప్రాథమిక జీవనోపాధి అందిస్తుందని ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యమని అన్నారు . నీటిని ప్రతి రోజు మనందరం తాగుతాం వ్యవసాయానికి పరిశ్రమల్లో వినోదం పరిశుభ్రత పారిశుద్ధ్యం ఆరోగ్య సంరక్షణ కోసం నీటిని ఉపయోగిస్తాం నీటి వనరులు అమూల్యమైనవని ఆయన అన్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మిషన్ భగీరథ జలశక్తి మంత్రిత్వ శాఖ 2019లో జిలశక్తి అభయాన్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి నీటిని సంరక్షించడం కోసం ప్రోత్సహించడానికి ప్రజలు భాగస్వామ్యం ప్రోత్సహించడానికి ఉద్దేశించిందని విద్యార్థులు కు తెలిపారు . పారిశుధ్యం పరిశుభ్రత మరియు పరిశుభ్రమైన నీరు లేకపోవడం వల్లే కలిగే వ్యాధులు చాలా ఇబ్బందిగా ఉంటుందని అన్నారు . పరిశుభ్రమైన నీరును వాడాలని ఆమె కోరారు . నీటిని సంరక్షణ పద్ధతులు అవలంభించకపోతే భావితరాల కష్టమేని ఆమె ఆందోళన చెందారు . విద్యార్థులుగా మీరు విద్యార్థి దశ నుండి నీటి పొదుపును అలపర్చుకోవాలని ఆమె పేర్కొన్నారు . సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ మాట్లాడుతూ అత్యుత్తమైన విలువైన వనరలలో నీరు ఒకటని బాధ్యతమైన నీటి వినియోగం ప్రతి ఒక్కరూ సురక్షితమైన నీటిని అందుబాటును ప్రోత్సహించడం పొదుపుగా వాడుకోవడం నేర్చుకోవాలని ఆయన విద్యార్థులతో అన్నారు . రోజువారి కార్యకలాపాలకు నీరు చాలా అవసరం కాబట్టి మంచినీటి వృధా చేయకుండా ఉండాలని ఆయన అన్నారు. నీటి నాణ్యతను మెరుగుపరచాలి అని కాలుష్యాన్ని తగ్గించడం పరిశ్రామిక వ్యర్ధాల ప్రమాదకర విడుదలను తగ్గించడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు . నదులు చిత్తడి నేలలు జలయాశయాలు అడవులు పర్వతాలు వంటి నీటి పర్యావరణ వ్యవస్థలను రక్షించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీ కంపెనీల్లో కార్మికుల భద్రత పై నిర్లక్ష్యం

**ఫిట్‌నెస్ లేని వాహనాలతో పొంచివున్న ప్రమాదాల ముప్పు..రేణుక అక్షర మహిళా మండలి**

**కార్మికుల భద్రత కోసం పోరాటానికి సిద్ధం.. మహిళా మండలి హెచ్చరిక**

**ఉపన్యాసాలకేనా....నిబంధనలు పట్టవా**

**ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని పునేం సరోజ డిమాండ్**



**మణుగూరు,మార్చి22(మీడియా టుడే)**
సింగరేణి ,మణుగూరు ఏరియా పరిధిలో ఓబీ కంపెనీలలో నడుస్తున్న వోల్వో వాహనాలపై భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని మణుగూరు అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు.ఆదివారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ,సదరు కంపెనీలలో వాహనాలు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా సంవత్సరాలుగా నడుస్తున్నాయని, కనీస భద్రతా సదుపాయాలు లేకుండా డ్రైవర్లను ప్రమాదకర పరిస్థితుల్లో పని చేయిస్తున్నారని ఆరోపించారు. డ్రైవింగ్ సీట్లు సైతం సరిగా లేవని, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.డ్రైవర్లపై పని ఒత్తిడి పెరుగుతుందని, భద్రత,వాహనాల ఫిట్నెస్ లపై నిజాలు బయటపెడితే యాజమాన్యాలు బెదిరింపులకు పాల్పడుతున్నాయని,వాహనాల పరిస్థితి గురించి బయటకు చెప్పిన డ్రైవర్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కంపెనీలకు అనుకూలంగా ఉంటున్నారని విమర్శించారు. కొందరు అధికారులు మామూళ్ల మత్తులో విధులు నిర్వర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు.ఇసుక ర్యాంపుల్లోనూ అదుపు లేకుండా వాహనాలు నడుస్తున్నాయని,ఇసుక ర్యాంపుల వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉందని, మద్యం సేవించి లారీలు నడిపే డ్రైవర్ల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పారు. అనేక ప్రాణనష్టాలు జరిగినప్పటికీ సంబంధిత శాఖలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీఏ శాఖ సారించాలని డిమాండ్ చేస్తూ..నియమాలు అమలు చేయాల్సిన అధికారులు కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, ఓబీ కంపెనీల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను వెంటనే తొలగించాలని అన్నారు.బ్రేక్ ఇన్స్పెక్టర్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.అధికారులుఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి


**-గత 8 సం. లుగా వేతనాలు పెంచకుండా శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు**

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , మార్చి 22 :**
ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రాచర్ల మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టుగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లిస్తాం , ఉద్యోగ భద్రత కల్పిస్తాం, అని చెప్పడం జరిగిందని, అట్టి హామీని ఇప్పటికి రెండు సంవత్సరాల కాలం పూర్తయినా కూడా పంచాయతీ కార్మికుల యొక్క ఏ ఒక్క సమస్యను నెరవేర్చకుండా, పంచాయతీలే పాలకవర్గాలే వేతనాలు చెల్లించాలని మెమో 2-03-26 తేదీన జారీ చేయడం వెనుక, తన యొక్క అసలు నిజ స్వరూపం బయటపడిందని, పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా వచ్చే అరకొర నిధులు గ్రామపంచాయతీలకే సరిపోవని, ఇప్పుడు కొత్తగా వచ్చిన సర్పంచులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికలలో గెలిచారని, అలాంటివారు, వివిధ గ్రామ అభివృద్ధి పనులకు పెట్టిన బిల్లులు రాక, వచ్చిన నిధులను వారే వినియోగించుకోవడం జరుగుతుంది . కానీ చిత్తశుద్ధితో పనిచేసిన కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి లో అందరూ సర్పంచులు లేరని, మూడు నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం సర్కులర్ ఇచ్చి,చెప్పినప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో రెండు నెలలు ఒక నెల మాత్రమే చెల్లించాలని, ఏదో అక్కడక్కడ మొక్కుబడిగా మాత్రమే పెద్ద గ్రామపంచాయతీలలో మూడు నెలల జీతాలు చెల్లించారని, మిగతావారు వివిధ కారణాలు చెబుతూ ప్రభుత్వం నుండి జీతాలు చెల్లించాలంటే బడ్జెట్ సరిపోతలేదని, కార్మికులు గట్టిగ నిలదీసి అడుగుతే వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే 10 లక్షలు అందించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి, ఎండిగా రవీందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు కాష్పాక శంకర్, సహాయ కార్యదర్శి వడ్లూరి లక్ష్మీనారాయణ, హుజురాబాద్ మండల అధ్యక్షులు ఆకునూరి సుధాకర్, మండల కార్యదర్శి, చొ పదండి బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు, శనిగరపు కొమురయ్య, కొయ్యడ సమ్మయ్య,మొలుగురి ప్రేమ్ కుమార్, బండ కవిత, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య, పోతుల రమేష్, రుద్రవరం నాంపల్లి, రామగిరి మల్లయ్య, రాచపల్లి రవి,గరిగంటి రవి, అంజి, ఎల్లయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ మార్చ్ 22**
మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పత్తేపు యాదగిరి గుండె మరియు కిడ్నీ సమస్యతో చాలా రోజుల నుండి బాధపడుతూ అనారోగ్యంతో మరణించారు,వారి యొక్కకుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు గ్రామ ప్రముఖులు, ఏజేఆర్ సభ్యులు తదితరులు యువత పాల్గొన్నారు

## రైతు ఉత్సవాలకు జిల్లా నుండి బయలుదేరిన బస్సులు

**జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 22, 2026:**
ప్రభుత్వం సిద్ధిపేటలోని నర్మెట గ్రామంలో తల పెట్టిన రైతు ఉత్సవాలకు జిల్లా నుండి 2 బస్సులు బయలు దేరాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఎ. డి. ఎ. కార్యాలయం నుండి ఆత్మ చైర్మన్ ఎస్. మురళి, వ్యవసాయ శాఖ ఏడిఏ, మండల వ్యవసాయ అధికారులు, చెన్నూర్, భీమిని డివిజన్ల రైతులతో బస్సు జెండా ఊపి ప్రారంభించారని తెలిపారు. మంచిర్యాల డివిజన్ లోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్, జన్నారం మండలాల రైతులతో లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి ఒక బస్సు రైతు ఉత్సవాలకు బయలుదేరిందని తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**భట్టి - భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి**

**అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం**



**మీడియా టుడే మధిర:**
అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో పలు గ్రామాలలో పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, స్థానిక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న

# వైభవంగా గోదావరి హారతి

**చైత్ర శుద్ధ చవితి ప్రత్యేకతతో భక్తుల రద్దీ పెరుగుతుంది.పురోహితుడు రామవజల రవికుమార్.**





**భద్రాచలం, మార్చి 22(మీడియా టుడే):** భద్రాచలం దివ్యక్షేత్రంలోని గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం సాయంత్రం గోదావరి హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చైత్ర శుద్ధ చవితి మాస ప్రవేశంతో భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని పురోహితుడు రామవజల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైత్ర శుద్ధ చవితి రోజు విశేష ప్రాధాన్యత కలిగినదని, ఆ రోజు నిర్వహించే గోదావరి హారతి ప్రత్యేకమని అన్నారు. గణపతి పూజ, దీపోత్సవం, అష్టోత్తర శతనామార్చనతో గోదావరి నదికి పూజలు నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, సిరిపురపు అశోక్ కుమార్ శర్మ దంపతులు ప్రసాదం పంపిణీ చేశారు. పూజా సామగ్రిని భద్రాచలం రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ అందించింది.హారతి ప్రారంభానికి ముందు హైదరాబాద్ అనిల్ అకాడమీ ఆర్ట్స్ నిత్య భారతి కళాశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ వరలక్ష్మి వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ శర్మ, అశోక్ కుమార్ శర్మ తదితరులు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు పాల్గొన్నారు.

# గరికపాటి మీకు ఆకలి అంటే ఏమిటో తెలుసా



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 22 కోదాడ** పేదరికం అంటే ఏమిటో తెలియని గరికపాటి పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం పట్ల బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోదాడలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాటలను అమ్ముకొని బ్రతికే వారికి పేదవాడి ఆకలి గురించి ఏమి తెలుసు? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమజీవులు చెమట, రక్తం దారపోసి దేశానికి సంపద ఉత్పత్తి చేసే పేదవాడి శ్రమ గురించి ఏమి తెలుసునని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో పేదవారికి కూడు, గుడ్డ, నీడ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రవచనాలు చెబుతున్నామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకొని ఉన్నత పదవుల్లోకి వెళ్లారని, కాలే కడుపులతో చదువుకోవడం ఎలా అని ప్రశ్నించారు. గరికపాటి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని రాములు డిమాండ్ చేశారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్




**వలిగొండ మార్చి 22 మీడియా టుడే**
మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గల గంగాపురంలో ఆదివారం గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు చేతుల మీదుగా సీసీ రోడ్ల ప్రారంభి ంచారు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొడ్డటి సత్యం మరియు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, వార్డు నెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తుదరులు పాల్గొన్నారు

# పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-మార్చి 22:** రాయికల్ మండల ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ అధ్యక్షులు గుగ్లవత్ చిరంజీవి అకాల మృతి పట్ల సంఘం నాయకులు, ప్రజాప్రతి నిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం చిరంజీవి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ మాట్లాడుతూ గుగ్లవత్ చిరంజీవి బంజారా సమాజ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని.. .ఆయన ఆకస్మిక మరణం సంఘానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని... కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజియుఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ నాయక్, మలోత్ తిరుపతి నాయక్, సురేందర్ నాయక్, భూక్యా శంకర్ నాయక్, బానోత్ ప్రకాష్ నాయక్, అంబాజీ నాయక్, భుక్య సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి కళ్యాణం

**రాయికల్-మీడియా టుడే-మార్చి 22:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు ఇంటికో బోనంతో గ్రామ విధులలో ఊరేగింపుగా తరలివెల్లి స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్న సన్నిధిలో అగ్ని గుండం ఏర్పాటు చేయగా భక్తులు అగ్ని గుండం దాటేందుకు పోటీ పడ్డారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ దీక్ష పరులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుస గంగా మల్లయ్య, సంగ మల్లయ్య, వంగ మల్లయ్య, నాగుల రాజేందర్, గంగుల చిన్న గంగారాం, నాగుల గంగయ్య,



మహేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మీడియా సమావేశం

**- ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కు సంబంధించిన ప్రధాన అంశాలపై**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్**





**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మాది పీపుల్స్ బడ్జెట్. సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకుఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు.యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకుఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాంఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది.ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం.ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం .ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం.హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్,...

# అన్నంపల్లిలో ఉచిత వైద్య శిబిరం ఘనవిజయం

**- 240 మందికి సేవలు, భూక్యా జంపన్న సేవలకు ప్రశంసల వెల్లువ**







**ములుగు జిల్లా బ్యూరో మర్చి 22, మీడియా టుడే**
ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘనవిజయాన్ని సాధించింది. బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరం జరిగింది. డాక్టర్ ప్రశాంత్ నాయకత్వంలో డాక్టర్ల బృందం-డాక్టర్ రవళి, నవీన్, చందనతో పాటు సిబ్బంది నర్సి, పవన్ పాల్గొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను వైద్యుల సూచనల మేరకు ఉచితంగా అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరత ఉన్న నేపథ్యంలో, ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగానిలిచింది.ఈ సందర్భంగా భూక్య జంపన్న తన సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వయంగా శిబిరాన్ని నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది.గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని తెలిపారు. భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాభివృద్ధి వేగంగా సాధ్యమవు తుందని అభిప్రాయ పడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్య సేవలను గ్రామానికి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, భూక్య కళ్యాణ్ నాయక్, సతీష్, స్వామి, అఖిల్, పోరిక బాలు, మంగు, గణేష్, పోరిక వంశీ, శిరీష్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుకు నోచుకోని సిసి రోడ్డు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 22:**
రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు మత్తడి ప్రక్కన గల సిసి రోడ్డు మరమ్మత్తుకు నోచుకోక అద్వాహంగా మారింది. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు మత్తడి పక్కన సిసి రోడ్డు కొట్టుకుపోవడంతో నడిచి వెళ్లే వారికి... ద్విచక్ర వాహనాలపై వెళ్లడం ఇబ్బందిగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సిసి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సౌదీలో ఉగాది రంజాన్ వేడుకలు

**జగిత్యాల-మీడియా టుడే-మార్చి 22:**




సౌదీ అరేబియాలోని రియాద్ లో సౌదీ అరేబియా తెలుగు సంఘం (సాటా)ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ వేడుకలు ఎంతో వైభవంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాటా రియాద్ అద్యక్షులు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు తమ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని.....కుటుంబ సభ్యులు, పిల్లలు, యువత కలిసి సంతోషంగా పండుగను జరుపుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పండితులు మురళి పంచాంగ శ్రవణం చేశారు. ఇమామ్ ముజమ్మిల్ ఈద్ మిలాప్ మరియు రంజాన్ మాసం విశిష్టతను వివరించారు. టాసా సౌదీ అధ్యక్షుడు స్వామి స్వర్ణ, సాటా ఫౌండర్ మల్లేశన్. సాటా రియాద్ కోర్ టీం సభ్యులు, శర్వాణి విద్యాధరణి, కోకిల ఒత్తూరి, ప్రీతి చౌహాన్, మహమ్మద్ నూరుద్దీన్, యోగేశ్వర రావు వీరవల్లి, సింగ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధునసురేష్,ముదిగొండ శంకర్, మురళీకృష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్ మహమ్మద్ కమిల్, దూదం సంజీవ్, శేఖర్ పదాల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**-గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 22 :**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాలకవర్గం,ప్రభుత్వానికి సహకరించినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని నవాబుపేటలో పలు అభివృద్ధి పనులకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలు మంజూరు కాగా గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజుతో కలిసి ఆదివారం నాలుగవ వార్డులో సిసి రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుళ్ల రజిత రాజు మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని కాలనీలలో రోడ్లు బాగుండాలని ప్రజలకు భద్రత కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధికి గ్రామాల్లో ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వాములుగా కలిసి రావాలన్నారు . ప్రభుత్వానికి పాలక మండలికి సహకరించాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే రైతు మహోత్సవ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నూతన వ్యవసాయ పద్ధతులు,ఆయిల్ ఫామ్ పంటల సాగు పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు .సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ రాష్ట్ర ప్రభుత్వం స్థాపించడం ఈ ప్రాంతానికి శుభసూచికమని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మండల ఏఈ నిరంజన్ రెడ్డి,వార్డు మెంబర్లు బి విజేత,ఎ సుజాత,పి తిరుపతి,బి వేణుగోపాల్,జి రఘుబాబు,కె శ్రీనివాస్, సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, గ్రామ నాయకులు కూతురు రవీందర్ రెడ్డి, బీ .వంశి క్రిష్ణ. బి ప్రశాంత్.ఎం రాజేందర్, సామ్రాజ్యం,రమేష్,జి కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశం

## ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కు సంబంధించిన ప్రధాన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మాది పీపుల్స్ బడ్జెట్ అని సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు. యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకుఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాం. ఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది.ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం.ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం .ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం.హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి హ్యూఏ మోడల్ ద్వారా 13,500 కోట్లు జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం. క్యూర్ ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు లోపల సర్వీస్ సెంటర్ అభివృద్ధి చేస్తున్నాం, ప్యూర్ లో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు ఫార్మా, అగ్రి, హౌసింగ్, హెల్త్ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం, రేర్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ధాన్యం, పప్పులకు విలువను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం. యూపీఏ ప్రభుత్వం హయాంలో గిరిజనులకు సాగు భూములపై హక్కులు కల్పించాం. రాష్ట్రంలో వారి భూములు సాగులోకి తెచ్చేందుకుగిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురాబోతున్నాం. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. సన్నధాన్యం సాగుచేసిన రైతులకు బోనస్ రూపంలో రెండు సీజన్లో ఒక్కో ఎకరాకు 25 వేలు జమ అయ్యాయి వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు. మన యూనివర్సిటీలను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లేందుకు, హార్వర్డ్ , స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలకు టీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు, చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 400 కోట్లు కేటాయించాం. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి అభివృద్ధికి 1000 కోట్లు ఖర్చు చేస్తామంటే హాస్యాస్పదంగా భావించారు కానీ నేడు బడ్జెట్లో కేటాయించి చూపం. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తే 100 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు మిగిలిన 400 కోట్లు ఈ సంవత్సరం వారికే కేటాయించాం. మిగిలిన అన్ని యూనివర్సిటీలకు అదే స్థాయిలో నిధులు ఖర్చు చేయబోతున్నాం. యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్లు కేటాయించాము. చరిత్రలో మొదటిసారి గోదావరి పుష్కరాలకు 440 కోట్లు కేటాయించాం. క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పనులు ప్రారంభించాం. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం .గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యంవారి తరపున ప్రభుత్వం ఆర్టీసీకి విద్యుత్ సంస్థలకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తుంది ,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడుతున్నాం.సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం. ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తాం.ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కాపా మురళి కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మూడుముంతల గంగరాజు యాదవ్,పగడాల మంజుల, బుక్క కృష్ణవేణి,కిలారి అనిల్ కుమార్, గాదెల ఝాన్సీ,శ్రీలత, కాపా సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా

# విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



ప్రైవేటు మోజులో పడకుండా విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ముఖ్యమంత్రి శ్రీ @revanth_anumula గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు స్కూళ్లకంటే ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మీట నొక్కి రాష్ట్ర రైతాంగానికి #RythuBharosa నిధులను విడుదల చేశారు.నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించి రైతులకు అంకితమిచ్చారు. తర్వాత జిల్లాలో రూ. 775 కోట్ల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో మరికొన్ని కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. "రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్షకు పైగా పనిచేస్తున్నారు. 18 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటన్నింటినీ ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నాం.వచ్చే విద్యా సంవత్సరం నుంచి #TelanganaPublicSchools ను ప్రారంభిస్తున్నాం. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రైవేటుకన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి టీచర్లు ఉన్నారు. ప్రైవేటు మోజులో పడొద్దు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. ఇంజనీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు. కానీ ఏటీసీల్లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత నాది. సాంకేతిక నైపుణ్యం ఉండాలి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల చొప్పున స్కాలర్ షిప్ ఇవ్వబోతున్నాం. విద్యార్థులు సొంత కాళ్లపై నిలబడాలి, ట్యాలెంట్ ఉంటే ప్రపంచం మనముందు తలవంచుకుని నిలబడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు @TummalaOfficial గారు, @DamodarCilarapu గారు, ఫూశీఅఖుఎబి×చీజ గారు, @INC_Ponguleti గారు, @VivekVenkatswam గారు, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి గారు. ఎంపీలు @Vemnarenderredy గారు, @RaghunandanraoM గారితో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న మరబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 22:** ఆదర్శ నగర్‌లో నిర్వహించిన విజయ దుర్గ అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 22:** శిల్పారామం మాదాపూర్ లో అంజనా చౌదరి ఆధ్వర్యం లో "సృజన ఉగాది సంబరాలు" రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో వడలి లక్ష్మి చే వేణువు కచేరి , డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, కళింగ నర్తన తిల్లాన, జతిస్వరం, దేవ దేవం భజే, అలరులు కురియగా, తరంగం, బాల కనకయ్య, చక్కని తల్లికి, త్రిమాత కౌతం, నీల మేఘ శరీర, పలుకే బంగారమాయె న, పుష్పాంజలి, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను మేధా, శ్రీ లాస్య, యుక్త, పూజ, హేమాన్య, కృతిక, వర్షిణి, సౌజన్య, ప్రియాంక, వేర్నికా, హర్షిత, విజయ మాధవి, సుష్మ, స్వాతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్నబీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 22:** స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ దేశం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, భగత్ సింగ్ లాంటి వారు చేసిన ప్రాణ త్యాగల ఫలితమే మనం ఆస్వాదిస్తున్న స్వాతంత్రం అని రవికుమార్ అన్నారు.ఆయన జీవితం మన ప్రధాని మోదీ కి ,మాలాంటి ఎంతో మంది నాయకులకు స్ఫూర్తి అని, మనం కూడా ఆయన స్ఫూర్తి తో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మనం కూడా ఎంతో కొంత మన బాధ్యతలను నిర్వహించాలన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, సంవత్సరంలో కనీసం ఒకటి రెండు సార్లైన బ్లడ్ డొనేట్ చేయాలని, దీని వలన కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి మనం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి, మరియు వారి సన్నిహితులు పాల్గొన్నారు.

## 48 గంటలే గడువు.. (మొదటిపేజీ తరువాయి)

మరోవైపు. లెబనాన్‌లో సరిహద్దుల్లో ఉన్న గ్రామాల్లో ఇళ్లను ఇజ్రాయెల్ కూల్చివేస్తోంది. బ్రిటన్ తమ అణు జలాంతర్గామి హెచ్ఎంఎ?స ఆన్‌స్టన్‌ను హోర్ముజ్ జలసంధివైపు తరలించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతుండటం, యూకే-అమెరికా ఉమ్మడి సైనిక స్థావరం డీగో గార్సియాపైకి ఇరాన్ క్షిపణులు ప్రయోగించడం నేపథ్యంలో జలాంతర్గామి తరలింపు ప్రాధాన్యం సంతరించుకుంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నుంచి ఈ నెల 6న బయలుదేరిన హెచ్ఎంఎ?స ఆన్‌స్టన్ జలాంతర్గామి ప్రస్తుతం అరేబియా సముద్రంలో హోర్ముజ్ జలసంధికి సమీపంలో మోహరించినట్టు అంచనా. ఆదేశాలు రాగానే దాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెబుతున్నారు.

# వివక్ష చూపను... (మొదటిపేజీ తరువాయి)

రైతులు పండించే ప్రత్యామ్నాయ పంటలకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 3లక్షల ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, దీనిని 10లక్షల ఎకరాలకు తీసుకెళ్తామని ప్రకటించారు. ఇతర దేశాల నుంచి నిత్యావసరాలను దిగుమతి చేసుకునే పరిస్థితి లేకుండా ఇక్కడి అవసరాలను ఇక్కడే తీర్చు కునేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాల న్నారు. 'ప్రతి పంటనూ లాభసాటిగా మార్చడమేబంగారు తెలంగాణ' అని అన్నారు.

**అంకాపూర్ రైతులే ఆదర్శం..**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వానికి అంకాపూర్ గ్రామ రైతులే ఆదర్శమని సీఎం అన్నారు. అక్కడి రైతులు మిగిలిన వారికి విభిన్నంగా పసుపు పండించి ఆర్థికంగా బలోపేతమయ్యారని చెప్పారు. ఇక రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, వీరి సంఖ్యను కోటికి పెంచేలా కృషి చేస్తామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలని, వారి కోసం ఎక్కడి నుంచైనా నిధులు తెస్తానని, ఇప్పటికే రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసం స్థలను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని, నిష్ణాతులైన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని చెప్పారు. ఇంజనీ రింగ్, డాక్టర్ చదువుల కంటే పాలిటెక్నిక్, ఐటీఐ చదివిన వారికి ఉద్యోగాలు త్వరగా వస్తున్నాయని, అందుకే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్య బోధన చేయిస్తున్నామని వివరించారు.

**ఎరువుల కొరత రావొచ్చు**

దేశాల మధ్య జరిగే యుద్ధం వల్ల యూరియా, ఎరువుల కొరత వచ్చే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అందుకే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలోని ఎరువులను పూర్తిగా తెలంగాణలోని రైతులకే వినియోగించుకునేలా కేంద్రం ప్రకటన చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రుల సహకారం అవసరమన్నారు. వారు ప్రధాని మోదీని కలిసి దీనిపై చర్చించాల న్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విషయాల్లో సమన్వ యంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పెద్దరైతు పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, రైతు బిడ్డగా, రైతుల కళ్లలో ఆనందం కోసమే రేవంత్‌రెడ్డి తపిస్తుం టారని చెప్పారు. కొంతమంది అధికారం కోసం గోతికాడి నక్కల్లా చూస్తున్నారని, వారికి రైతులే తగిన బుద్ధి చెబుతారన్నారు. యూరియా కొరత సమయంలో రైతుల బాధలు, వారి చెప్పులు చూసి సంతోషపడిన ఘనత ప్రతిపక్ష పార్టీలదని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కారుకూతలు మానుకోవాలన్నారు. తెల్లకాగితాన్ని నల్లగా మార్చడం తప్ప పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో బీఆర్ఎస్ పాత్ర ఏమీ లేదన్నారు.

**శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు**

నర్మెట్టలోని పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ సందర్భంగా రూ.141.34 కోట్లతో సిద్దిపేట మునిసిపాలిటీలో నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ నగర్‌లో రూ.1.43 కోట్లతో నిర్మించిన యూపీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించారు. ఎన్సాన్‌పల్లిలో రూ.78 కోట్లతో నిర్మించిన జిల్లా జైలు భవనం, రూ.15 కోట్లతో 50 పడకల సమీకృత ఆయుష్ ఆస్పత్రి, రూ.3.60 కోట్లతో సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను, నంగునూరు మండలం గట్లమల్యాలలో రూ.1.43 కోట్లతో పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించారు. గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌కు, రూ.16.62 కోట్లతో మర్కూక్‌లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో అదనపు మౌలిక సదుపాయాలకు, రూ.8.65 కోట్లతో సమీకృత మండల కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన చేశారు. రూ.9.65 కోట్లతో జగదేవ్‌పూర్‌లో సమీకృత మండల కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

**అన్ని విధాలా రాజధాని అభివృద్ధి**

**నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం**

**సెల్‌ఫోన్ల గురించి మాట్లాడితే.. చులకన చేశారు**

**వైసీపీవాళ్లు అమరావతిని శ్మశానమని గేలి చేశారు**

**తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం**

**కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు**

**భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం**

**రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్**

**ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి**

**ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు**





హైదరాబాద్, మార్చి 22

ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే..

**సంస్కరణలు అందిపుచ్చుకుని**

1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.

**వైసీపీ హయాంలో..**

వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం.అలాగే రాష్ట్రాన్ని మూడు రీజి యన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిల యన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.

**గ్రీన్ ఎనర్జీలో ఏపీ నెంబర్ 1**

భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.

**తిరుమలలో ఏఐ సాంకేతికత**

తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టర్ల సవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**పీపీపీతోనే అభివృద్ధి**

పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

# ఆల్ ఇండియా సర్కస్ కంపెనీ !



కాంగ్రెస్ పార్టీ అత్యున్నత కార్యనిర్వాహక విభాగం పేరు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ). శతాబ్దంన్నర వయసున్న ఆ పార్టీ ఇప్పుడు భావదారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నది. పూటకో మాటబీ ప్రాంతానికో ఆటబీ అగమ్యగోచర బాటతో దేశ ప్రజల విశ్వాసం ఎప్పుడో కోల్పోయింది. రెండు రాష్ట్రాలకే పరిమితమై అది కూడా ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టి ఉప ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది. దరిమిలా దాని విలువలు కూడా పతనమైనయి. సర్వభ్రష్టతకు గురైన ఆ పార్టీ వ్యవహారం అచ్చు సర్కస్‌ను తలపిస్తున్నది. కనుకనే ఏఐసీసీని ఆల్ ఇండియా సర్కస్ కంపెనీ (అఖిల భారత సర్కస్ కంపెనీ) అనవలసి వస్తున్నది. 1969లో 'గరీబీ హటావో' నినాదం ఇచ్చిన్రు ఇందిరా గాంధీ. ఆమె నాయకత్వ పటిమ, బ్యాంకుల జాతీయాకరణ తదితర అంశాలను ఏ మాత్రం తక్కువ చేయడం లేదు గానీ, గరీబీ హటావో కోసం ఆ పార్టీ నిజాయితీగా కృషిచేసింది లేదు. చేసి ఉంటే, నాలుగు దశాబ్దాల తర్వాత ఆమె కోడలు'ఆహార భద్రతా చట్టం' తెచ్చి ఉండాల్సిన అవసరమొచ్చేది కాదు! కాంగ్రెస్ పార్టీ మరొక 'విధాన రాహిత్య' ఉదాహరణ చూద్దాం! వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిద్దామని 'స్వామినాథన్ కమిషన్' ఏర్పాటు చేసింది 2004, నవంబర్ 18న నాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం. వ్యవసాయ ఉత్పాదకత, ఆహార భద్రత, రైతుల సంక్షేమం, రైతుల ఆత్మహత్యల వంటి అనేక అంశాలపై సిఫారసులు చేసింది కమిషన్. వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 50 శాతం ఎక్కువగా ఉండాలని సిఫారసు చేసింది కూడా. స్వామినాథన్‌కు తామే రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, ఆయన సభలో ఉండగానే ప్రతిపాదించిన కనీస మద్దతు ధర ఇచ్చేది లేదని తేల్చిచెప్పింది యూపీఏ ప్రభుత్వం. దేశ సుభిక్షత కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి తార్కాణం ఇది.

**మరో విషయం:**

మత రాజకీయాలకు తాము వ్యతిరేకమనీ, తమంత సెక్యులర్ లేరని జబ్బలు చరచుకునే కాంగ్రెస్ హయాంలోనే అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణానికి శిలాన్యాస్ జరిగింది. రాజీవ్‌గాంధీ ప్రధానిగా శిలాన్యాస్ చేస్తే, పీవీ హయాంలో బాబ్రీ మసీదు కూల్చివేత జరిగింది. దేశాన్ని కుదిపేసే తీవ్ర అంశాలపైన సీరియస్‌నెస్ లేకపోవడం ఒక పక్కబీ అట్టడుగు స్థాయి నుంచీ అత్యున్నత స్థాయి వరకూ ఆ పార్టీలో, వాళ్ల ప్రభుత్వాలలో వేళ్లూనుకున్న అవినీతి మరోపక్క! పంటలను నాశనం చేసే పార్థీనియం 'కలుపు మొక్క'ను 'కాంగ్రెస్ గడ్డి' అని పిలుస్తారు కదా. అట్లా ఈ దేశాన్ని వ్యవస్థీకృత అవినీతితో నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ. రాహుల్ గాంధీ హయాం అయితే మరీ అధ్వాన్నం. మన దేశాన్ని నాలుగు వందల ఏండ్లు పాలించి, దివాలా తీయించింది బ్రిటిష్ వలస పాలన. ముగ్గురు ప్రధానుల వారసుడైన రాహుల్ బాబా లండన్ పోయి, అదే బ్రిటిష్ పార్లమెంట్‌లో మన దేశం గురించి అవమానకరంగా మాట్లాడుతరు! ఎన్నికల వేళల్లో తామూ హిందువులమేనని పైపై పూతలు పూసుకొని నానా ప్రయాసలు పడుతరు. ఆస్తికులైనా, నాస్తికులైనా ప్రజలు పట్టించుకోరు, తమ సమస్యలు తీర్చటం పట్ల, తమ జీవన ప్రమాణాలు మెరుగుపరచడం పట్ల ఎంత స్థిరచిత్తంతో ఉన్నారు పాలకులు అనేదే ముఖ్యం ప్రజలకు. దురదృష్టవశాత్తూ ఈ దూరదృష్టి లోపించిన జాతీయ పార్టీ జనానికి చేదు పాలనే చూపిస్తున్నది, నిరంతరంగా. ఈ పూట గడిస్తే చాలన్న కురచబుద్ధి తప్ప మరోటి లేదు కాంగ్రెస్ పార్టీకి. క్రికెట్ పిచ్చి ఉన్న దేశ యువత అంతా ఊగిపోయి ఓట్లేస్తరనుకొని సచిన్ టెండూల్కర్‌కు పార్లమెంట్ ఎన్నికల ముందు రాజ్యసభ పదవి ఇచ్చింది కాంగ్రెస్. అదే చేత్తో రేఖకు కూడా ఇచ్చింది. తర్వాతి ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. ఆ ఇద్దరూ పార్లమెంటుకు సక్కగ పోయింది కూడా లేదు. ఇప్పుడు అజారుద్దీన్‌ను చూసి జూబ్లీహిల్స్, బీహార్‌లో ఓట్ల వర్షం కురుస్తదనుకుంటే, వాళ్ళ ఖర్మ! చేసే పనిలో చిత్తశుద్ధి ఉండాలె. తూతూ మంత్రం పనులకు తుపుక్కున ఉమ్మేస్తరు జనం. అజార్‌కు హడావుడిగా మంత్రి పదవి ఇచ్చిన్రు. ఈ ఆర్భాటాలు, అడ్‌హక్ పనులు జనాలను రంజింపజేస్తయనుకునే చావు తెలివి కాంగ్రెస్‌ది. ఎప్పటి నుంచో కాంగ్రెస్ అభిమాని, ముఖ్యంగా ఇందిరమ్మ అంటే ప్రాణం పెట్టే ఒక మిత్రుడు అన్నాడు మొన్న అక్టోబర్ 31న%ా% 'దివంగత నాయకురాలి వర్ధంతికి మనసారా ఒక ఫేస్‌బుక్ పోస్ట్ కూడా పెట్టలేకపోతున్న. బట్టలూడదీసి కొడితే తప్ప ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం అర్థం కాదు' అని సీఎం పబ్లిక్‌గా అన్న తర్వాతబీ గాంధీ వారసులు ఎవరూ దానిని తప్పు పట్టకపోగా, రాష్ట్రాన్ని రేవంత్‌కు ఇష్టారాజ్యంగా వదిలేసిన్రు. రాహుల్ గాంధీకి స్ఫూర్తి ఇవ్వలేని నాయనమ్మ నాకెట్లా ఇవ్వగలరు?అన్నడు విషాదం మొహమంతా నింపుకొని! ఇది ఆ పార్టీకి గౌరవమా? దేశమంతా తుడిచిపెట్టుకుపోతున్న వేళ, తెలివి తెచ్చుకోవడం మానేసి, ఇంకా ఇంకా పాతాళంలోకి కూరుకుపోవడం, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఆ పతనంలో భాగస్వాములు కావడం ప్రజాస్వామ్య ప్రియులకు ఆమోదమా? ఢిల్లీలో రాహుల్ చుట్టూ, తెలంగాణలో రేవంత్ చుట్టూ తిరుగుతున్న మేథో ఉపగ్రహాలు చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. దేశమంతా రాజ్యాంగం పట్టుకు తిరుగుతూ హక్కుల గురించి లెక్చర్లు దంచే రాహుల్‌గాంధీకి బస్తీ పేదల జీవితాల్ని చిదిమేస్తున్న రేవంత్ బుల్డోజర్ కనబడదు! హైదరాబాద్‌ను హైడ్రాబ్యాడ్‌గా నిలబెట్టిందీ పట్టదు! బీహార్ చెరువులో ఈత కొడుతూ చేపలు పట్టే యువరాజుకు కులవృత్తులను అవమానించే రేవంత్ అసభ్య పదజాలం, ప్రతీకలూ వినబడవు. అదే బీహార్ గురించి తమ తెలంగాణ నాయకుడి వాచాలత పట్ల ఎపుడైనా క్లాస్ పీకినట్టు మనకైతే తెలియదు. తాను చాయ్ తాగిన చిక్కడపల్లి లైబ్రరీలో నిరుద్యోగులకుబీ తాను ఎక్కితిరిగిన, ఇపుడు కిరాయి డ్రైవర్‌గా మారిన అప్పటి ఆటో ఓనర్ మస్రత్ అలీకి ఒకసారి కనపడగలరా రాహుల్? పది మంది ఎమ్మెల్యేల చోరీ, జూబ్లీహిల్స్‌లో వేలాది ఓట్ల చోరీదారు అయిన తమ పార్టీ చరిత్ర దేశమంతా 'ఓట్ చోరీ' క్యాంపెయిన్‌లో సిలబస్‌గా పెట్టగలరా రాహుల్‌గాంధీ? మీ తండ్రి గారు తెచ్చిన ఫిరాయింపు నిరోధక చట్టం కర్ణాటకలో అసెంబ్లీ తీర్మానాలు చేసి మరీ ప్రయోగిస్తరు కానీ, తెలంగాణలో అటకెక్కించేస్తరా రాహుల్ జీ?ఇట్లా పూటకో రీతిగల్ల నీతి తప్పిన పార్టీ జాతీయపార్టీ ఎట్లా అవుతుంది? ఏ జాతిని తలెత్తుకునేలా చేయగలరు వీళ్లు? ఇవే కారణాలు కదా 'ఇండియా కూటమి'లో ఏ ఒక్క పార్టీకి కూడా కాంగ్రెస్‌పై నమ్మకం లేకుండా పోవడానికి! దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినమని చెప్పుకొనే పార్టీ, గాడ్సేల వారసులంటూ రాజకీయ విమర్శలు చేసే పార్టీ, తమ గురివింద కింద నలుపు గమనింపు లేకనే కదా వారి జూబ్లీహిల్స్ అభ్యర్థి పట్టపగలే తంతాం, తరిమేస్తామని రంకెలు వేస్తుంటే మౌన ఆమోద ముద్ర వేస్తున్నది?

ముఖ్యమంత్రీ, ఆయన కుటుంబం అక్రమాలు, దౌర్జన్యాల గురించి మంత్రి కూతురే బాహాటంగా చెప్పినా ఎలాంటి ఉలుకూ లేని దేశోద్ధారక యువరాజు ఎవరికి ఆశాదీపం కాగలరు? మంత్రులు సైతం ఒకరి పట్ల ఒకరి అవమానకర పద ప్రయోగాలు, దూషణలుబీ ఆర్టీఐ ప్రయోగిస్తే తప్ప సొంత శాఖ నుంచే మంత్రులకు రాని సమాచారం మంత్రులకు తెలియకుండానే సీఎం నిర్ణయాలుబీ అత్యున్నత న్యాయస్థానాన్ని సైతం అవమానించగలిగే తెంపరితనంబీ విదూషకులను తలదన్నే పార్టీ యంత్రాంగంబీ మోసం తప్ప మరోటి లేని మంత్రాంగం.. ఎవరి కోసం ఈ కుప్పిగంతులు, ఈ సర్కస్ గెంతులు? వీరికి మంగళం పాడాల్సిన సమయం వచ్చేసింది. ఈ ప్రహసన, పరిహాసాస్పద పాలనకు కౌంట్‌డౌన్ చెప్పాలి. పర్జన్య శంఖారావం స్థాయిలో సౌండ్ రావాలి. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి. బరిగీసి కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశంలోనే మేటిగా నిలిపిన బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలి. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు రావాలని త్రికరణ శుద్ధిగా నమ్మే కేసీఆర్‌ను బలోపేతం చేయడం ఇప్పుడు మనందరి అవసరం. కాంగ్రెస్ పార్టీకి ఉన్న జాడ్యాలూ, అవలక్షణాలూ మనను దరిజేర్చలేవు. ఆ విషయం వారికి కూడా అర్థం కావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పక తప్పదు. తెలంగాణ ఇంక ఎంతమాత్రమూ %ఋనివఅ టశీతీ ్రత్తీుత్వం% కాదని ఓటు గుద్ది మరీ చెప్దాం. అతిశయోక్తి కాదు మిత్రులారా, రేపటి దేశ ఆశ కూడా మనమే! అందుకు నాందీ ప్రస్తావన జరగాల్సిందే. ఇంట గెలవాలి, రచ్చా గెలవాలిబీ సర్కస్ కంపెనీ రచ్చను అడ్డుకోవాలి! మర్చిపోకండి నవంబర్ 11న, కారు గుర్తుకు ఓటు నవ్య భవ్య భవితకు చోటు!

# అమెరికాలో ఎగిసిన భారతీయం

అగ్రరాజ్యంలో మరోమారు భారతీయం సగర్వంగా రెపరెపలాడింది. రిపబ్లికన్ ఝుంఝామారుతాన్ని తట్టుకొని అమెరికాలో ఉదారవాదం ముందుకువచ్చింది. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వం, అద్వితీయం. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో భారత సంతతి అభ్యర్థులు వివిధ కీలక పదవులను గెలుచుకొని చరిత్రను సృష్టించారు. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో భారతీయ సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి మన హైదరాబాద్ మహా నగరంలో జన్మించిన గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో ఈసారి భారత సంతతి పౌరులు పెద్ద సంఖ్యలో పోటీ చేసి తమ ఉనికిని చాటుకున్నారు. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని భారత సంతతికి చెందిన ఓ చిచ్చర పిడుగు చేజిక్కించుకోవడం మరో చరిత్రే. ఆ అద్వితీయ గౌరవాన్ని దక్కించుకున్నది ప్రముఖ భారతీయ చిత్రదర్శకురాలు మీరా నాయర్ కుమారుడైన జోహ్రాన్ మమ్దానీ కావడం మనకు గర్వకారణం. ఆఫ్రికాలో జన్మించిన భారత సంతతి తొలి మేయర్‌గా మమ్దానీ రికార్డు సొంతం చేసుకున్నారు. దేశాధ్యక్షుడే వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచారు, గెలిచారు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది.

# ప్రైవేటు విద్యకు ప్రభుత్వ కాటు




దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వారి ఆదాయాన్ని బట్టి విద్యా వ్యయాన్ని సర్కారే భరించే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వచ్చింది. వృత్తివిద్యా కోర్సులు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఒక వరంగా పరిణమించింది. ఆర్థికంగా భారమైనా తర్వాతి ప్రభుత్వాలు కూడా ఈ పథకాన్ని కొనసాగించాయి. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమా అని మళ్లీ చదువులు ఆగమయ్యే పరిస్థితి దాపురించింది. 22 నెలల క్రితం అలవికాని హామీలతో అధికారం హస్తగతం చేసుకున్న , ప్రభుత్వం అనేక నిరుపయోగమైన పథకాలకు ప్రాధాన్యతనిస్తూ వాటికి బడ్జెట్ కేటాయిస్తూ నిధులు విడుదల చేస్తున్నది. కానీ రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యావకాశాలు కల్పిస్తున్న పథకాన్ని కుట్రపూరితంగా నీరు కారుస్తున్నది. గత రెండేండ్లుగా ప్రైవేట్ కళాశాలలకు నిధులు ఇవ్వడం లేదు. దాంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు గత కొంతకాలంగా ప్రభుత్వానికి పదేపదే మహజర్లు సమర్పించి, చివరగా నిరవధిక బంద్ అస్త్రాన్ని ప్రయోగించారు. మొత్తం పదివేల కోట్ల రూపాయలు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం బాకీ పడింది. విసుగు చెందిన యాజమాన్యాలు నెల క్రితం సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తామని బెదిరిస్తే ప్రభుత్వం చర్చలకు దిగివచ్చి వారిని బుజ్జగించే ప్రయత్నం చేసింది. చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం రూ.1200 కోట్లకు టోకెన్లు ఇచ్చింది. కానీ దీపావళి నాటికి రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసి తన అలవాటుగా వాగ్దాన భంగానికి పాల్పడింది. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల వారు లోపల్లోపల కొంత మొత్తాన్ని విడుదల చేయించుకున్నట్టు తెలిసింది. ఇది మరీ దారుణం. ఇప్పుడు మళ్లీ నవంబర్ మూడో తేదీ నుండి భంగపడ్డ ఈ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బందుకు పిలుపునిచ్చాయి.

నవంబర్ ఆరవ తేదీన లక్ష మంది సిబ్బందితో హైదరాబాదులో సభ జరపడానికి నిర్ణయించాయి. అదేవిధంగా 10వ తేదీ లేదా 11వ తేదీలలో 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాదులో ధర్నా చేపడతామని కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో సరిపోను బోధనా సిబ్బంది లేక ప్రైవేటు కళాశాలలో ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు చెల్లించక మొత్తం మీద వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే వారికి విద్యాభంగం జరుగుతున్నది. ఇట్టి బంద్ కార్యక్రమానికి విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు కూడా తమవంతు మద్దతును తెలియజేశాయి. ప్రైవేట్ యాజమాన్యాల కింద వివిధ కళాశాలల్లో ఇంజినీరింగ్, న్యాయవిద్య, ఎంబీఏ, బీబీఏ, నర్సింగ్, పాలిటెక్నిక్, బి.ఎడ్, ఎం.ఎడ్ డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు నడుస్తున్నాయి. వీటిలో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకుంటుండగా వీటికి సంబంధించిన ట్యూషన్ ఫీజు గత మూడు సంవత్సరాలుగా దాదాపు పదివేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం యాజమాన్యాలకు చెల్లించవలసి ఉన్నది. నిర్వహణ ఖర్చులు భరించలేక, సిబ్బంది జీతభత్యాలు చెల్లించలేక విధి లేని పరిస్థితుల్లో ప్రైవేటు మేనేజ్మెంట్లు ప్రభుత్వంపై ప్రత్యక్ష చర్యకు తలపడుతున్నాయి. బకాయిల చెల్లింపు విషయంలో మాట తప్పిన ప్రభుత్వం ఇప్పుడు ప్రైవేట్ కాలేజీల మీదకు విజిలెన్స్ దాడులకు సిద్ధపడుతున్నది. దీనిని కూడా యాజమాన్యాలు ఖండిస్తున్నాయి. ఒకరకంగా యాజమాన్యాలపై ప్రభుత్వం విజిలెన్స్ దాడుల పేరు మీద బెదిరింపులకు దిగజారుతున్నదని విద్యార్థులు, సిబ్బంది, యాజమాన్యాలు కూడా ఆరోపిస్తున్నారు. ఇది ఒకరకంగా బ్లాక్‌మెయిలింగ్‌గానే పరిగణించాలి. ఒకపక్క ఒక్కొక్క విద్యార్థికి రూ.35000 చెల్లించవలసి ఉండగా గత రెండేళ్లుగా కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద అడ్మిషన్ పొందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేటు పాఠశాలల్లో ప్రశ్నార్థకంగా మారుతున్నది. యాజమాన్యాలు ఆ పథకంలో తమ దగ్గర చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల చదువు నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. కొంతకాలంగా ప్రైవేటు వృత్తి విద్య కళాశాలల యాజమాన్యాలు కూడా ప్రత్యక్ష చర్యలకు దిగుతామని హెచ్చరించినా ప్రభుత్వంలో పెద్దగా చలనం లేదు. మొత్తంగా పాఠశాల విద్య, జూనియర్ కళాశాలవిద్య, వృత్తి విద్యలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది. వాటిలో చదువుతున్న విద్యార్థులకు దినమొక పరీక్ష లాగా సాగుతున్నది. వారు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారు. 2023 వరకు విజయవంతంగా సాగిన ఈ పథకం కాంగ్రెస్ చేతిలో అభాసు పాలవుతున్నది. ప్రభుత్వం తక్షణమే మేల్కొని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నట్టుగా కనీసం సగం డబ్బు, అంటే రూ.5000 కోట్లయినా విడుదల చేసి ఈ అనిశ్చిత పరిస్థితిని తొలగించాల్సిందిగా విద్యాభిమానులకు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



మన జీవన ప్రయాణంలో రోడ్లు, రవాణా అనేవి అత్యంత కీలకమైనవి. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వం ఒక్కటే భరించే బాధ్యత కాదు, ప్రతి పౌరుడి వ్యక్తిగత ధర్మం కూడా. మన దేశంలో ప్రతిరోజూ వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వేలాది కుటుంబాలు శాశ్వత దుఃఖంలో మునిగిపోతున్నాయి. ఈ ప్రమాదాల వల్ల వ్యక్తిగత నష్టం మాత్రమే జరగడం లేదు. కుటుంబాల ఆర్థిక వెన్నెముకలు తెగిపోతున్నాయి, సామాజిక స్థిరత్వం దెబ్బతింటున్నది, తద్వారా దేశ అభివృద్ధి కుంటుపడుతున్నది. అతివేగం, రెడ్ సిగ్నల్ దాటడం, హెల్మెట్ ధరించక పోవడం వంటి నిర్లక్ష్యాలు యువకుల జీవితాలను, వారి కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. మన జీవితాలు మన బాధ్యత. మనందరి సమష్టి బాధ్యత! తెలంగాణ ప్రభుత్వం రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యం గల అంశంగా తీసుకుంటోంది. "ఆగండి... జీవితం కొనసాగేందుకు!" అన్నది ప్రభుత్వం నినాదం. ఈ నినాదం మాటలకే పరిమితం కాకుండా, రోజువారీ జీవితం లో ఒక అలవాటుగా మారాలి. ప్రతి రోడ్డు ప్రయాణం ఒక సంతోషకరమైన అనుభవంగా మారాలి. మనం సురక్షితంగా ఇంటికి చేరుకుంటే, మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. సమాజం బలంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో రవాణాశాఖ రోడ్డు భద్రతను బలోపేతం చేస్తోంది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టాం. డ్రైవర్ అలిసిపోయినప్పుడు హెచ్చరించే వ్యవస్థలు, సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, వేగ నియంత్రణ పరికరాలు.. మొదలైన వాటి ఏర్పాటు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తోంది. ప్రతి డ్రైవర్‌కు, కండక్టర్‌కు సురక్షిత డ్రైవింగ్, ఫస్ట్ ఎయిడ్, అత్యవసర సహాయంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రమాద సమయంలో తక్షణ చర్యలు సాధ్యం అవుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, సిగ్నల్ లైట్లు, రోడ్డు సైనేజీ, రంప్‌లు ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 'రోడ్డు భద్రతా వారోత్సవాలు' నిర్వహించడం లాంటి అవగాహన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో భద్రతా భావనను నాటుతున్నాం. ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే 'గోల్డెన్ అవర్ రెస్పాన్స్'లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు, ఫైర్ సర్వీసెస్, ఆరోగ్య శాఖల సమన్వయంతో ప్రాణరక్షణ చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి అనేక చర్యలు ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి. కానీ ఇవన్నీ సఫలం కావాలంటే ప్రజల సహకారం అవసరం. ప్రభుత్వ చర్యలు- ప్రజల బాధ్యతలు కలిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. సురక్షిత ప్రయాణాలు సాధ్యమవుతాయి. చట్టాలు, సదుపాయాలు ఎన్ని ఉన్నా మనలో బాధ్యత లేకపోతే మార్పు రాదు. ప్రతి వాహనదారుడు రోడ్డు మీద ఉన్న ప్రతి ఒక్కరి ప్రాణానికీ బాధ్యత వహించాలి. తాగి వాహనం నడపడాన్ని మానుకోవాలి. మన ప్రాణాలను కాపాడే హెల్మెట్, సీటుబెల్టులను తప్పనిసరిగా ధరించాలి. తలకు గాయాలవ్వడం వల్లనే 70శాతం మరణాలు జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. ప్రయాణ సందర్భంలో ఫోన్‌లను ఉపయోగించకండి, వేగాన్ని తగ్గించండి. అతివేగం 60శాతం ప్రమాదాలకు కారణమవుతున్నది. ఒక్క క్షణం ఏమారినా మనకు, మన కుటుంబాలకు శాశ్వత నష్టం జరుగుతుందనే వాస్తవాన్ని గుర్తెరగండి. రోడ్డు మనందరిది%-% పాదచారులకు, సైకిలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వండి. ఓవర్ లోడింగ్ విషయంలోను, రాత్రి ప్రయాణాల సమయంలోను జాగ్రత్తలు తీసుకోండి. ఈ సామాజిక బాధ్యతలు మనలో సానుకూల మార్పును తెస్తాయి. మన సమాజాన్ని మరింత బలంగా, సంతోషంగా నిర్మిస్తాయి. ప్రతి చిన్న అడుగు కూడా ఒక పెద్ద మార్పునకు దారి తీస్తుంది. రోడ్డు అనేది మనందరం పంచుకునే స్థలం, అంతేగానీ పోటీ మైదానం కాదు. రోడ్డు మీద 'నాకు మాత్రమే అర్జెంట్ పని ఉంది' అనే ఆలోచనను వదిలేయాలి. క్రమశిక్షణ, సహనం, ఇతరుల భద్రత పట్ల గౌరవం ఇవ్వడం లాంటివే రోడ్డు భద్రతకు మూలస్తంభాలు. ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలి. ప్రతి ఆగడం జీవితాన్ని కొనసాగించే మొదటి అడుగు కావాలి. మనమందరం కలిసి నడిస్తేనే సురక్షిత రోడ్డు, రక్షిత ప్రయాణం మన సొంతం! ఈ సంస్కృతి మన రోజువారీ జీవితంలో సానుకూల శక్తిని నింపుతుంది. మన పిల్లలకు మంచి భవిష్యత్తును అందిస్తుంది. సురక్షిత రోడ్డు మన సమాజాన్ని మరింత ఐక్యంగా, సంతోషంగా చేస్తుంది. తెలంగాణ రవాణా శాఖ తరపున నేను ప్రతి పౌరునికీ ఈ పిలుపునిస్తున్నాను: మనమంతా రోడ్డు భద్రతా రాయబారులుగా మారుదాం!



# అనర్హులను నియంత్రించటం తప్పా?



మన దేశంలో ప్రభుత్వ ప్రతి నిర్ణయాన్నీ రాద్ధాంతం చేసే కొందరు ప్రతిపక్ష నేతలున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, విపక్షంలోకి వస్తే మరో మాట మాట్లాడతారు. ప్రభుత్వంపై బురద చల్లుతుంటారు. ప్రభుత్వ పథకాల్లో, చర్యల్లో లోటుపాట్లు ఉంటే చట్టసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి, ప్రజలకు మేలు జరిగే చర్యలైతే సహకరించాలి. తాజాగా గత ప్రభుత్వం ఇవ్వాల్సిన డీఏ బకాయిల్లో ఈ ప్రభుత్వం కొంత చెల్లిస్తే ఉద్యోగులు కూడా సంతోషించారు, అయినా కొందరు విమర్శించారు. ప్రభుత్వం సామాన్య ప్రజల గురించి కూడా ఆలోచించాలి కదా అన్నారు. ఇక అనర్హులకి పెన్షన్లు రద్దుపై మరికొందరు విపక్ష నేతలు విమర్శలు గుప్పించారు. వృద్ధుల పింఛను 200 రూపాయలు ఉన్నపుడు స్థితిపరులు ఆ పింఛన్లు తీసుకోవటం నామోషీగా భావించారు. క్రమంగా ప్రభుత్వాలు రెండు వేలు, మూడు వేలు, నాలుగు వేలు అని పెంచుతూ పోతుంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పెద్ద జీతాలు, ఆదాయం పొందే కొందరి తల్లిదండ్రులు తాము కూడ పేదలమని కొందరు అవినీతి ఉద్యోగుల సాయంతో పింఛన్లు పొందారు. దివ్యాంగుల విషయంలో కూడా అంగవైకల్యం లేకపోయినా పెన్షన్లు పొందటం పేపర్లలో చూస్తున్నాం. ప్రజల సొమ్మే కదా అని కొందరు ప్రభుత్వ పెద్దలు అడ్డగోలు పంపిణీకి కారణమయ్యారు. మరోవైపు నిజంగా అంగవైకల్యం ఉన్నవారికి మాత్రం లంచం ఇవ్వలేదని కొందరు ఉద్యోగులు ఏదో ఒక సాకుతో వారి పెన్షన్లు మంజూరు చేయక ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు. తమ పింఛన్లు ఆగిపోయాయని నిజమైన పేదలు, దివ్యాంగులెవరైనా ఫిర్యాదు చేస్తే%-% పరిశీలించి మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, కొందరు విపక్ష నేతలు 'పేదలపై పిడుగులు' అంటూ ఆందోళన చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లు, రేషన్ వంటి పథకాలపై సంబంధిత అధికార బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత లేని వారినందరినీ తొలగిస్తే కోట్లాది రూపాయలు ఆదా అవుతాయి. ఇక మహిళలకు మేలు చేయాలని ప్రభుత్వం భావిస్తే%-% గుజరాత్‌లో వలె సంపూర్ణ మద్యనిషేధం విధించలేక పోయినా, ముఖ్యమైన కూడళ్లలో మద్యం షాపులను మూయించటం, తగ్గించటంబీ తెలంగాణలో వలె తాగుడు మాన్పించటానికి డీ అడిక్షన్ సెంటర్లు తెరిపించే చర్యల వంటివి చేపడితే శాంతిభద్రతలు కొంత మెరుగుపడి, మహిళలకు భద్రత లభిస్తుంది. అవసరం లేని సంక్షేమ పథకాలు పెరిగే కొద్ది ప్రభుత్వాలు మద్యం ఆదాయంపై ఆధారపడుతున్నాయి.

పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలు, జల్సా సంస్కృతి, తాగుడు వంటి సామాజిక రుగ్మతల దుష్ప్రభావాలపై మంత్రులు, ప్రజాప్రతినిధులు సామాన్య ప్రజానీకాన్ని చైతన్యపరిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. అసలు వృద్ధుల, దివ్యాంగుల పింఛన్లు, రేషన్ వంటి సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలెవరో తెలియాలంటే, తమ కుటుంబసభ్యుల వివరాలతో కూడిన డిక్లరేషన్‌ను లబ్ధిదారులు ఇవ్వాలని ప్రభుత్వం కోరాలి. విపక్షాలు సమాజానికి ప్రయోజనం కలిగించే ఇటువంటి అంశాలపై ప్రభుత్వానికి సహకరించాలి. ప్రభుత్వం కూడా మంచి పనులు చేసుకుంటూపోవాలి. అప్పుడే మన దేశం ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతమై అభివృద్ధి చెందుతుంది.

# నోబెల్ బహుమతుల్లో మన ఉనికి ఏదీ?



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా నోబెల్ బహుమతులు పశ్చిమ దేశాలకు- అందులోనూ ఎక్కువగా అమెరికా, యూరప్ దేశాల్లోని విశ్వవిద్యాలయాలకు చెందిన శాస్త్రవేత్తలకు లభించాయి. మానవజాతి మేలుకోసం మహత్తరమైన కృషి చేసిన వారికి ప్రతి ఏటా ఇచ్చే ఈ ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారం మన భారతీయులకు ఎందుకు రావట్లేదు? ప్రపంచ వ్యాప్తంగా 1901 నుంచి 2025 మధ్య నోబెల్ విజేతలుగా నిలచిన 990 మంది వ్యక్తులలో కేవలం 12 మంది మాత్రమే భారతీయులు, భారత మూలాలు ఉన్నవారు ఉండటం నిరాశ కలిగించే విషయం. ఎందుకీ పరిస్థితి? మరోవైపు పశ్చిమ దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలు ప్రధానంగా అమెరికా, ఐరోపాకు చెందిన పలు విశ్వవిద్యాలయాలు అప్రతిహతంగా నోబెల్ బహుమతి విజేతల జైత్రయాత్రను కొనసాగిస్తు ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇందుకు ప్రధాన కారణం- రెండో ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా అత్యంత ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలను ప్రపంచం నలుమూలల నుండి తన వైపునకు ఆకర్షించడం. ప్రపంచ యుద్ధాల తర్వాత అనేకమంది పరిశోధకులు అవకాశాల కోసం అమెరికాకు వలస వెళ్లారు. ఈ బ్రెయిన్ గెయిన్ అమెరికాకు వరంగా మారింది. అగ్రశ్రేణి ప్రతిభావంతులు, అత్యుత్తమ మేధావులు, ప్రతిభావంతులైన పరిశోధకులకు అమెరికన్ విశ్వవిద్యాలయాలు ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలికాయి. ఫలితంగా శాస్త్ర పరిశోధనలు కొత్త పుంతలు తొక్కాయి. అమెరికన్ విశ్వవిద్యాలయాల ప్రాంగణంలో బలమైన పరిశోధనల సంస్కృతి ఆవిర్భవించింది. అద్భుతమైన మౌలిక వసతులతోపాటు, పెద్ద ఎత్తున నిధులు సమకూర్చడంతో ఆయా శాస్త్ర రంగాల్లో ప్రాథమిక, మౌలిక పరిశోధనలు పెరిగాయి. శాస్త్రవేత్తలు తక్షణ ఫలితాల కోసం గాక దీర్ఘకాలిక ఆవిష్కరణల కోసం ప్రత్యేకంగా పనిచేయటం సాధ్యమైంది. స్వేచ్ఛ, సృజనాత్మకత, హేతుబద్ధత, విమర్శనాత్మక ఆలోచన పునాదులుగా అమెరికన్ విశ్వవిద్యాలయాలు బలమైన విజ్ఞాన కేంద్రాలుగా అవతరించాయి. 1901 నుండి 2025 వరకు అత్యధికంగా 427మంది నోబెల్ విజేతలు అమెరికా నుంచే రావటం గమనార్హం. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్, కాలిఫోర్నియా, చికాగో, కొలంబియా, ప్రిన్స్‌టన్, యేల్ విశ్వవిద్యాలయాలు నోబెల్ బహుమతి విజేతలకు శాశ్వత చిరునామాలుగా నిలిచాయి.


విశ్వవిద్యాలయాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నోబెల్ విజేతలకు చోదకశక్తిగా మారింది. సాధారణంగా- భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్య శాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం... తదితర రంగాలలో ప్రాథమిక, మౌలిక పరిశోధనలు, ఆవిష్కరణలు నోబెల్ బహుమతి విజయాలకు దారితీస్తాయి. అమెరికాలో 20వ శతాబ్దం మధ్యకాలం నుండి ఈ ప్రాథమిక, మౌలిక పరిశోధనలకు అపారమైన పెట్టుబడులు పెడుతున్నారు. మన దేశంలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ఇక్కడ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల సంఖ్య విస్తృతంగా ఉన్నా అవి పలు సమస్యలతో నిత్యం సతమతమవుతూ ఉంటాయి. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన విశ్వవిద్యాలయాలు పరిశోధనల మీద ఆధారపడే వ్యవస్థలుగా కాక, పరీక్షల మీద, పాఠ్యాంశాల కంఠస్థం మీద ఆధారపడే వ్యవస్థలుగా రూపొందటంతో సమస్య మరింత జఠిలమైంది. విజ్ఞాన శతాబ్దంగా పిలువబడుతున్న 21వ శతాబ్దంలో మన విశ్వవిద్యాలయాలు ఇంకా భావ దారిద్ర్యంతో, బూజుపట్టిన ఆలోచనలతో, సవర్ణ ఆధిపత్య అగ్రహార భావజాలంతో కునారిల్లుతున్నాయి. దీనికి తోడు అరకొర నిధులు, మౌలిక వసతుల కొరత, వివక్ష, అణచివేత, ఆశ్రిత పక్షపాతం వంటివి వినూత్న పరిశోధనలకు, ఆవిష్కరణలకు ప్రధాన అవరోధంగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలి. అలాగే బడ్జెట్‌లో పరిశోధనలకు కేటాయిస్తున్న నిధుల మొత్తాన్ని పెంచాలి. అభివృద్ధి చెందిన దేశాలు తమ బడ్జెట్లో ఎక్కువ భాగం పరిశోధనలకు కేటాయిస్తున్నాయి. ఇజ్రాయిల్ 5.56శాతం, దక్షిణ కొరియా 4.9శాతం, అమెరికా 3.46శాతం, జపాన్ 3.3శాతం, చైనా 2.1శాతం పరిశోధనల కోసం ఖర్చు పెడుతున్నాయి. కానీ మన దేశం 0.64శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నది. భారతదేశ పరిశోధనా వ్యవస్థ ప్రధానంగా- అంతరిక్షం, రక్షణ, ఫార్మా, వ్యవసాయ రంగాల్లో కేంద్రీకృతమై గణనీయ అభివృద్ధిని సాధించింది. కానీ ప్రాథమిక మౌలిక పరిశోధనలు, ఆవిష్కరణలలో ఇంకా వెనుకబడే ఉంది. ఈ దిశగా మన దేశ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే సత్ఫలితాలను సాధించవచ్చు.

# సమరాంగణ సూత్రధారి ఇందిర

ఇరవయ్యవ శతాబ్ది నాటి దూరదృష్టి గల పాలకుల్లో నెహ్రూ ఒకరు. వేగంగా ఆర్థికాభివృద్ధి సాధించడం ద్వారానే త్వరితంగా దేశ స్వాతంత్ర్యం, సమగ్రతలను కాపాడుకోవడం, పేదరికాన్ని నిర్మూలించడం, సామాజిక సంక్షేమం సాధించడం వీలవుతుందని ఆయన గట్టిగా విశ్వసించారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవడంలోనే ఆయన ఆలోచనా స్థాయి అర్థమవుతుంది. అందుకే ఆయన పాలనా కాలంలో అన్ని రంగాల్లోనూ సత్ఫలితాలు గణనీయంగా సంభవించాయి. ఇక, 1966లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయి. వీటితో పాటు బడ్జెట్ డెఫిసిట్ పెరగడం, విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962, 1965నాటి యుద్ధాలు, పాకిస్థాన్%-% చైనా కూటమి ఏర్పాటులో సైన్యంపై ఖర్చు పెంచడం వంటివీ జరిగాయి. వర్షాలు లేక కరువు ఏర్పడింది. ధరలు పెరిగాయి. పాలనా ఖర్చులు తగ్గించుకోవడం వీలుపడలేదు. అయినా, యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారి ప్రాణాలు కాపాడగలిగారు. అందరు నాయకుల్లో ఉన్నట్టుగానే ఇందిరాగాంధీలోనూ కొన్ని బలమైన అంశాలు, కొన్ని బలహీన అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు: ఎందరి నుంచి సలహాలను ఆహ్వానించినా, తన స్వీయ నిర్ణయానికే ప్రాధాన్యమిచ్చే గుణం ఆమెది. ఇది ఆమె రాజకీయ చతురత. అంతేకాదు, ఎలాంటి నిర్ణయాన్నైనా ధైర్యంగా, త్వరితంగా, సరైన సమయంలో తీసుకోవడం ఆమెకు అలవాటు. ఆమె తీసుకున్న చాలా నిర్ణయాల్లో మనం దీన్ని గమనించవచ్చు.

# తక్కువ వడ్డీతో లోన్ కావాలా.. ఇలా చేయండి!

జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఏడాది క్రితం రూ. 40 వేలు ఉన్న పసిడి ధర ప్రస్తుతం రూ. లక్షకు పైగా పెరిగిపోయింది. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధరలతో పుత్తడి ప్రియులు షాక్‌కు గురవుతున్నారు. బంగారం కొందామంటే అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతీయులు ముఖ్యంగా బంగారం అంటే చాలా విలువ ఇస్తారు. దేశంలోని మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారు. పేదవారి నుంచి ధనికులు వరకు తమకు వీలైనంత బంగారం కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా మహిళలకు సారీ ఫంక్షన్, పెళ్లి సమయంలో కట్నంగా బంగారు ఆభరణాలు అందజేస్తారు. దీంతో బంగారం వాడకం మిగితా దేశాలతో పోలిస్తే మనదేశంలోనే ఎక్కువ. ఇక డిమాండ్‌కు తగ్గట్టుగానే ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. ధరల పెంపుతో ప్రతి ఒక్కరూ బంగారాన్ని ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించారు. కేవలం ఆభరణంగా, పెట్టుబడిగానే కాకుండా ఆర్థిక అవసరాల్ని వేగంగా తీర్చే నగదు వనరుగా బంగారం మారడంతో తాకట్టు పెట్టడం ద్వారా కూడా లోన్లు పొందొచ్చు. గత జూన్ వరకు చూస్తే భారతీయుల దగ్గర బంగారం నిల్వలు 34,600 టన్నులకు చేరాయని.. దీని విలువ చూస్తే ఏకంగా రూ. 335 లక్షల కోట్లుగా ఉంటుందని అమెరికా ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. ఎక్కువ భాగం ఇంట్లోని లాకర్లలో నిరుపయోగంగా ఉంటున్నట్లు తెలిపింది. ఈ మధ్య బంగారం ధరలు పెరుగుతున్నందున గోల్డ్ ని అమ్మేందుకు బదులు లోన్ రూపంలో తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యత రగతి ప్రజలు గోల్డ్ లోన్ తీసుకు నేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా లోన్ తీసుకునేవారు పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల కంటే



బంగారం తాకట్టు పెట్టి లోన్ పొందుతున్నారు. పర్స నల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా ఎక్కవ వడ్డీ పడుతుంది. అదే గోల్డ్ లోన్ తీసుకుంటే వడ్డీ తక్కువగా ఛార్జ్ చేస్తారు. అధిక వడ్డీ కంటే తక్కువ వడ్డీ పడుతున్నందున బంగా రం తాకట్టుపెట్టి లోన్ తీసుకునేం దుకు ముందుగా ఆలోచిస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటం టే.. ఇక్కడ క్రెడిట్ స్కోర్, ఇన్ కమ్ ఉండాల్సిన పని లేదు. దీంతో బంగారంపై లోన్ కి ఎలాంటి రిస్క్ ఉండదు. బంగారం విలువను బట్టి అందులో 70-85 శాతం లోన్ ఇస్తారు. ఇక బ్యాంకులు లోన్ కూడా త్వర గానే ఇస్తారు. ఆభరణాల నాణ్య త పరిశీలించి.. బ్యాంకులు గంటల వ్యవధిలోనే లోన్ మంజూరు చేస్తా యి. ఇతర పర్సనల్ లోన్, ఎడ్యుకేషన్ లోన్, వెహికిల్ లోన్ వంటి వాటితో పోలిస్తే.. గోల్డ్ లోన్ వడ్డీ రేట్లు చాలా తక్కువగా (కనీసం 10-18 శాతం) ఉండను న్నాయి. బంగారు రుణాల చెల్లింపులపై ఈఎంఐ లేదా వడ్డీని నెలవారీగా కా కుండా 3/6 నెలలకు ఓసారి చెల్లిం చవచ్చు. అంతేకా కుండా లాస్ట్ పేమెంట్ లో అసలు చెల్లించే బుల్లెట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా కూడా సెటిట్ మెంట్ చేసుకోవచ్చు.

### రోజుకు రూ. 200 మీద కాదనుకుంటే..

## లక్షన్నర మీ సొంతం.. ఎలాగంటే..




ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు భవిష్యత్తు అవసరాల కోసం నగదు పొదుపు చేస్తున్నారు. నగదు పొదుపు చేసేందుకు బ్యాంకుల్లో అనేక పథకాలు ఉన్నా.. చాలా మంది పోస్టాఫీస్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇందులో నగదు పెడితే ఎక్కడికి పోదనే ఒక నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. నగదు పొదుపు కోసం పోస్టాఫీస్‌ల్లో చాలా పథకాలు ఉన్నాయి. అందులో ఒకటి ఆర్డీ.. అంటే రికరింగ్ డిపాజిట్ పథకం. కేవలం రోజుకు రూ. 200 కడితే.. నెలకు రూ. 6 వేలు అవుతుంది. అలా రెండేళ్లు కట్టాలి. మొత్తం రూ.1,44000 అవుతుంది. దీనికి 6.7 శాతం వడ్డి అదిస్తుంది. అంటే రూ.10,112 వస్తుంది. అంటే రెండేళ్ల తర్వాత మొత్తం రూ. 1,54112 వస్తుంది. ఒక వేళ.. మీకు అత్యవసరంగా నగదు అవసరమైతే.. మీ మొత్తం డిపాజిట్‌లో 50 శాతం వరకు రుణం పొందవచ్చు. ఇక పోస్టాఫీస్‌లో ఆర్డీ కట్టేందుకు ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్లు కాల పరిమితి ఉంటుంది. మనం ఎన్నేళ్లకు నగదు కడితే అందుకు తగ్గట్టుగా వడ్డీ వస్తుంది. ఉదాహరణకు.. ఐదేళ్లకు ఆర్డీ కడితే..60 నెలల తర్వాత తీసుకోవచ్చు. అలా కాకుండా దానిని మరో ఐదేళ్ల వరకు పెంచుకునే వెలుసుబాటు ఉంది. దీంతో అధిక వడ్డీ వస్తుంది. అలా లక్షాధికారిగా సులువుగా కావచ్చు. అయితే 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు.. ఈ ఆర్డీ ఒపెన్ చేసేందుకు అర్హులు. ఏ పోస్టాఫీస్‌లో అయినా ఈ ఖాతా తెరవవచ్చు. ఒక వేళ పిల్లలు మైనర్లు అయితే.. పిల్లల పేరు మీద వారి తల్లిదండ్రులు ఖాతా తెరవవచ్చు. ఇది నమ్మకమైన పొదుపునకు సులువైన మార్గం.

# భారత్‌కు బడా బ్యాంకులు కావాలి



ముంబై: భారత్‌లోనూ ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకు ల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), సంబంధిత బ్యాంకులతో చర్చిస్తున్నట్టు వెల్లడించారు. ఎస్‌బీఐ 12వ బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్ కాంక్లేవ్- 2025 సదస్సులో ఆమె ఈ విషయం చెప్పారు. మన దేశంలో ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకుల ఏర్పాటుపై తుది నిర్ణయం తీసుకునేందుకు చాలా కసరత్తు చేయాల్సి ఉంటుందని సీతారామన్ తెలిపారు. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనల కోసం ఆర్‌బీఐ, బ్యాంకులతో చర్చిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ లేదా విలీనాల ద్వారా ప్రభుత్వం ఇందుకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకులను మన దే?శంలో ఏర్పాటు చేయడం ఎలా? అనే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎసబీ)ను మరింత కుదించి ఏర్పాటు చేస్తారా? లేక వేరే మార్గమేదైనా ఆలోచిస్తారా? అనే అంశంపై స్పష్టత రావడం లేదు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) వంటి పీఎసబీల ప్రైవేటీకరణకు నీతి ఆయోగ్ నాలుగేళ్ల క్రితమే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగ సంఘాల వ్యతిరేకత, ఇతర సమస్యల కారణంగా గత నాలుగేళ్లుగా ఈ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో ఐఓబీ, సీబీఐతో పాటు మరో రెండు పీఎసబీలను ఆర్థికంగా బలంగా ఉన్న ఇతర పీఎసబీల్లో విలీనం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు వినిపిస్తున్నాయి. మరో ఐదేళ్లలో ప్రపంచంలోని టాప్-10 బ్యాంకుల్లో ఒకటిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇదే సదస్సులో ప్రసంగించిన ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. గురువారం తమ బ్యాంకు షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.86 లక్షల కోట్లు) చేరినట్టు ఆయన వెల్లడించారు. కాగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రస్తుత 20 శాతం నుంచి 49 శాతానికి పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు. దీనివల్ల ప్రభుత్వ-ప్రైవేట్ బ్యాంకుల మ?ధ్య మరింత సమతుల్యత ఏర్పడుతుందన్నారు. ఆ పీఎసబీల ప్రైవేటీకరణతో దేశ ప్రయోజనాలకు, ఆర్థిక సమ్మిళితానికి ఎలాంటి ముప్పు లేదని ఇటీవల కేంద్ర ఆర్తిక మంత్రి సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పీఎసబీలను ప్రైవేటీకరించడం ముమ్మాటికీ దేశ, సామాజిక ప్రయోజనాలకు ముప్పని బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన తొమ్మిది యూనియన్లకు ప్రాతినిధ్యం వహించే యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫబీయూ) ఒక ప్రకటన లో తెలిపింది. దీనివల్ల ఉద్యోగ భద్రతతో పాటు బ్యాంకుల్లోని ప్రజల సొమ్ముకూ ఎలాంటి భద్రత ఉండదని హెచ్చరించింది. ప్రైవేటీకరణ కంపెనీలకు మేలు చేస్తుందే తప్ప, ప్రజలకు కాదని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగాన్ని సామాజిక, రాజ్యాంగ బాధ్యతగా చూడాలే తప్ప, లాభాల కోసం చేసే వ్యాపారంగా చూడకూడదని యూఎఫబీయూ కోరింది. ఏ పీఎసబీని ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

## రోజుకు రూ.6తో నుంచి రూ. 40 లక్షల లబ్ధి పొందవచ్చని మీకు తెలుసా?





రోజుకు కేవలం ఆరు రూపాయల కంటే తక్కువ.. రూ.5.48 ఖర్చుపెట్టండి. అదే మీకు ఆపదలో ఎంతో అండగా నిలుస్తుంది. మీ ఎస్బీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ ద్వారానే రోజుకు ఈ మొత్తాన్ని చెల్లించి రూ.40 లక్షల బెనిఫిట్ పొందవచ్చు. ఈ పాలసీ పొందడానికి ఖాతాదారుడు ఏడాదికి రూ.2000 ప్రీమియం చెల్లించాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని అందిస్తోంది.

మీరు ఏడాదికి రెండు వేలు చెల్లిస్తే, రూ. 40 లక్షలు, ఏడాదికి వెయ్యి చెల్లిస్తే రూ. 20 లక్షలు, లేదూ.. ఏడాదికి వంద రూపాయలు మాత్రమే చెల్లిస్తే, రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ అనుబంధ సంస్థ అయిన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో తమ ఖాతాదారులకు సమగ్రమైన, చౌకైన ఈ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని అందిస్తోంది. ఇది అనుకోని ప్రమాదాల బారిన పడ్డప్పుడు ఎంతో ఊరటనిస్తుంది. రోడ్డు, విద్యుత్తు ప్రమాదాలు, వరదలు, భూకంపాల వంటి ప్రకృతి విపత్తులు.. యాక్సిడెంట్స్, పాముకాటు వంటి కారణాలతో మరణించినా బాధితుడు సూచించిన నామినీకి రూ.40 లక్షలు, ఎస్‌బీఐ అందిస్తుంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. 18 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసు లోపు వారికి అర్హత ఉంటుంది. ఈ తరహా స్కీమ్స్ ఇతర బ్యాంకులు కూడా తమ ఖాతాదారులకు అందిస్తున్నాయి. హెల్త్ పరంగానే కాదు, ఇతర రంగాలకు కూడా తక్కువ ప్రీమియంతో ఎస్బీఐ ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పిస్తోంది.


# ధనవంతులు కావాలనుకుంటే..

# ఇవిగో సింపుల్ చిట్కాలు..




దేశంలో అత్యధిక శాతం మంది ప్రజలు మధ్య తరగతి జీవులే. ఉద్యోగంలో నెల నెల వచ్చే రాబడిలో ఎంతో కొంత దాచుకోవాలని అనుకుంటారు. తీరా జీతం వచ్చాక.. ఇంటి అద్దె, పాలు, నిత్యావసర వస్తువు కొనుగోలు చేయడానికే అది సరిపోతుంది. ఇక పండగ వేళ ఏదో ఆఫర్ ఇస్తున్నారంటూ ఫ్రిజ్, బైక్ లేదా మరో వస్తువు కొనుగోలు చేస్తారు. అది కూడా ఈఎంఐ పెట్టి మరీ కొంటారు. దీంతో ప్రతి నెలా ఈఎంఐ కింద కొంత నగదు తప్పకుండా చెల్లించాల్సి వస్తుంది. దాంతో నెల మధ్యలోనే జేబు ఖాళీ అయిపోతుంది. ఇంట్లో అవసరాల కోసం అప్పుల వేట ప్రారంభమవుతుంది. మధ్య తరగతి జీవులు ప్రతి నెలా పడే పాట్లే ఇవి. అయితే దీని నుంచి బయట పడాలంటే.. జీతం పెరగకపోయినా పర్వాలేదు. కానీ, కొన్ని అలవాట్లు మార్చుకోవాలని ఆర్థిక రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆ అలవాట్లను మార్చుకుంటే.. ధనవంతులుగా మారతారని వారు స్పష్టం చేస్తున్నారు. మరి మార్చుకోవాల్సిన అలవాట్లు ఏంటి.. నిపుణులు ఏం చెబుతున్నారనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో క్రెడిట్ కార్డులు వినియోగం భారీగా పెరిగిపోయింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి, తమకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడానికి క్రెడిట్ కార్డులు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. క్రెడిట్ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుకుని కట్టేస్తున్నారు. దీంతో నెలవారీ ఖర్చుల భారం భారీగా పెరిగిపోతుంది. ఇలా క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వినియోగించడం, అప్పులు చేయడం వల్ల ఆర్థికంగా కుదేలవుతారని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంపాదనంతా అప్పులు తీర్చేందుకే సరిపోతుందని.. పొదుపు చేయడం కష్టతరం అవుతుందంటున్నారు. అత్యవసర నిధి ఉండాలి. ఎప్పుడైనా అనారోగ్య సమస్య తలెత్తవచ్చు. లేదా ఉద్యోగం కోల్పోవచ్చు. అలాంటి సమయంలో ఈ అత్యవసర నిధి కీలకంగా మారుతుంది. అయితే, కొందరి వద్ద అత్యవసర నిధి ఉండదు. దీంతో అవసరమైనప్పుడు అప్పుల కోసం చూస్తుంటారు. తెలిసిన వారిని, తెలియని వారిని అప్పులు అడుగుతుంటారు. మరి అప్పు దొరుకుతుందా అంటే కష్టమే అని చెప్పాలి. పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పలేం. అందుకే.. ముందు చూపుతో వ్యవహరిస్తూ కనీసం 6 నెలల ఖర్చులకు సంబంధించిన డబ్బును ఆదా చేసుకోవడం ఉత్తమమైన మార్గం. లేదంటే.. అత్యవసర సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మరికొందరు ప్రజలు.. ఇతరులతో పోల్చుకుంటూ సమస్యలను ఏరికోరి తెచ్చుకుంటారు. తమ పొరుగువారికి కారు ఉంటే.. మనకు కూడా ఆ వాహనం ఉండాలనుకుంటారు. ఆ క్రమంలో హోదా కోసం కార్లు, ఖరీదైన గాడ్జెట్‌లను కొనుగోలు చేస్తారు. సరిపడా డబ్బు, ఆదాయం లేకపోయినా రుణాలు తీసుకుని మరీ నచ్చినవి కొనుగోలు చేస్తుంటారు. దీని ఫలితంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతారు. ఇంకేముంది.. ఆందోళన, ఒత్తిడి సదరు వ్యక్తుల జీవితంలో భాగమైపోతుంది. అందుకే.. గొప్పలకు పోవద్దని, ఉన్నదాంట్లో సర్దుకుని జీవించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక ఎందులో అయినా పెట్టుబడి పెట్టేటప్పుడు ముందస్తు ప్లాన్ అనేది ఉండదు. క్రిప్టో, స్టాక్ ఎక్స్ఛేంజ్ఇ అంటూ బ్బడిముబ్బడిగా ఎందులోపడితే అందులో పెట్టుబడులు పెట్టేస్తుంటారు. కనీస అవగాహన, ప్లాన్ లేకుండా పెట్టుబడులు పెట్టడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. అందుకే.. పెట్టుబడులు పెట్టేముందు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ఎందులో పెట్టుబడి పెడితే ప్రయోజనం కలుగుతుందో, లాభాలు వస్తాయో పరిశీలించాలి. ఆ తరువాత పెట్టబడులు పెట్టాలని హితవు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఎస్ఐపీలలో ఇన్వెస్ట్‌మెంట్ల గురించి తెలుసుకుని ఇన్వెస్ట్ చేస్తే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు. మొత్తం మీద మధ్యతరగతి ప్రజలు.. వచ్చిన జీతాన్ని చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. అంటే.. తొలుత చిన్న చిన్న అప్పులు ఉంటే వాటిని తీర్చేయాలి. ఆ తర్వాత ఇంటికి కావాల్సిన సరుకులు తెచ్చుకోవాలి. ఇక మిగిలిన నగదులో కొంత సొమ్ము బ్యాంక్ లేదా పోస్టాఫీసుల్లో నెలనెల దాచుకోవాలి. ఏ రోజు ఏ అనారోగ్యం మనల్ని చుట్టు ముడుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో పదో పరకో దాచుకోవాలి. ఒక వేళ అత్యవసరమై అప్పు తీసుకోవాల్సి వస్తే మాత్రం తొలుత జీవిత భాగస్వామితో చర్చించి ఒక నిర్ణయానికి రావాలి. ఆ తర్వాత ముందుకు అడుగు వేయాలి. అప్పుగా తీసుకున్న నగదు.. చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. ఇలా ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళితే మధ్య తరగతి వారు సైతం సంపన్న వర్గం జాబితాలో చేరేందుకు ఎక్కువ సమయం పట్టదని నిపుణులు చెబుతున్న మాట.

## అధిక ఫ్యాట్ పాలు తాగితే గుండె ఆరోగ్యం పాడవుతుందా.. నిజాలు తేల్చేసిన నిపుణులు..



పాలు, పాల ఉత్పత్తులు ఎంత ముఖ్యమైనవో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్లు సహా శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు వీటి నుంచి లభిస్తాయి. ముఖ్యంగా చిన్న పిల్లల ఎదుగుదలకు పాలు ఎంతగానో తోడ్పడతాయి. అయితే, చాలా మందిని ఓ భయం ఏళ్ల తరబడి నుంచి వెంటాడుతోంది. అధికంగా ఫ్యాట్ ఉన్న పాలు తాగితే దమనుల్లో కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత సమస్యలు వస్తాయని ఆందోళనకు గురవుతుంటారు. అయితే, ఇందులో ఎంతవరకు నిజముందనే విషయాలను పరిశోధకులు తేల్చేశారు. తాజాగా జరిగిన అధ్యయనంలో దీనికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారిపై కార్డియా ఓ అధ్యయనం చేసింది. యుక్త వయస్సులో ఉన్నవారు పాలు, పాల ఉత్పత్తులు వినియోగించినప్పుడు వారి గుండె ధమనుల్లో కాల్షియం పేరుకుపోవడానికి గల సంబంధాన్ని సైంటిస్టులు పరిశోధించారు. ఎందుకంటే దమనుల్లో క్యాల్షియం పేరుకుపోవడం అనేది గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అయితే, ఫుల్ ప్యాట్ పాలు గుండెకు ఎలాంటి నష్టం కలిగించకపోగా దమనుల్లో కాల్షియం పెరుకుపోకుండా కొంతమేర రక్షణ కల్పిస్తుందని తేల్చారు. 1980 దశకం నుంచి 3 వేల మందికి పైగా వ్యక్తు లను ఈ పరిశోధనలో భాగం చేశారు. దాదాపు 25 ఏళ్లపాటు వారిపై అధ్యయనం చేశారు. ప్రయోగంలో పాల్గొన్న 3,110 మందిలో కేవలం 904 మందిలోనే క్యాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు. ఆ తర్వాత పరిశోధకులు మరింతగా అధ్యయనం చేసి వారి ఆహారపు అలవాట్లను పరిశీలించగా.. ఫుల్ ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు తీసుకున్న వారిని దమనుల్లో క్యాల్షియం అతి తక్కువగా పేరుకుపోయిందని గుర్తించారు. దీంతో తక్కువ ఫ్యాట్ కలిగిన పాలు, పాల ఉత్పత్తులు వాడిన వారితే పోలిస్తే ఎక్కువగా ఫ్యాట్ ఉన్న పాలు, పెరుగు, చీజ్ వంటివి వాడిని వారిలో నష్టం తక్కువగా ఉందని తేల్చారు. అయితే, ఫుల్ ఫ్యాట్ పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఈ అధ్యయనం నిరూపించలేదని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అధ్యయనం కేవలం ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారి దమనుల్లో పేరుకుపోయే క్యాల్షియం గురించి మాత్రమే వివరిస్తుందని అంటున్నారు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం, జన్యు సంబంధ అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంతో పాటు పాల ఉత్పత్తులు తీసుకోవాలే కానీ అధికంగా వాటిని వియోగించమూ మంచిది కాదని చెబుతున్నారు.

## వాళ్లు కొంటున్న బంగారం చూస్తే అబ్బురపడాల్సిందే..



బంగారం ధరలు ఇటీవలి కాలంలో చుక్కలనంటుతున్నాయి కదా.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ మేలిమి బంగారం ధర 4379 డాలర్ల స్థాయికి చేరడం. ఇక దేశంలో10 గ్రాముల బంగారం ధర 1.32 లక్షలకు చేరింది. ఎందుకిలా బంగారం ధర పైపైకి పోతోంది అన్నది తెలుసుకోవాల్సిన అవసరం ప్రతీ వినియోగదారుని మీదా ఉంది. దేశంలో బంగారం ధర బాగా పెరిగిపోవడానికి ఒక కారణం పండుగల సీజన్ అయితే, మెయిన్ రీజన్.. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారం కొనడం.

ఈ ఏడాది 2025, సెప్టెంబర్ నెలలోనూ వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగానే బంగారం కొన్నాయి.



## ఒంటరిగా కూర్చుని ఏడ్చేదాన్ని

కెరీర్ ప్రారంభంలో కథానాయిక శ్రీలీలను ట్రోలింగ్స్ చాలా ఇబ్బంది పెట్టాయట. ఈ కారణంగా ఓ దశలో ఆమె కన్నీటి పర్యంతం అయ్యిందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించింది శ్రీలీల. 'నేను చాలా సెన్సిటీవ్. అందుకే కెరీర్ తొలినాళ్లలో నాపై వచ్చిన ట్రోల్స్ చూసి తట్టుకోలేకపోయాను. ఒంటరిగా కూర్చొని ఏడ్చేదాన్ని. ఓ దశలో అవి శృతిమించడంతో నా మనసంతా నిరాశ అలముకుంది. సినిమాలు నా ఒంటికి పడవని నిర్ణయానికి వచ్చేసి, ఆ విషయాన్ని అమ్మకు చెప్పాను. కాలేజ్‌కెళ్లి చదువుకుంటానన్నాను. అప్పుడు అమ్మ చెప్పిన మాటలు నాలో మార్పుని తెచ్చాయి. 'నీ గురించి వాళ్లు అంత సమయాన్ని వృధా చేసుకుంటున్నారంటే నువ్వు ఎదిగావని అర్థం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప హీరోయిన్ కాలేరు. ఈ ఫేమ్ తేలిగ్గా రాదు.. అర్థం చేసుకో..' అని అమ్మ నచ్చజెప్పింది. అప్పట్నుంచి ట్రోల్స్‌ని చదవడం, చూడటం మానేశా. నెగిటివ్ కామెంట్స్‌ని ఎలా డీల్ చేయాలో నేర్చుకున్నా' అంటూ తనలో వచ్చిన మార్పు గురించి గర్వంగా చెప్పుకున్నది శ్రీలీల.

## తొలి సినిమా హీరోతోనే వందో సినిమా



బహుభాషానటులు మాదిరిగానే, బహుభాషా దర్శకులు కూడా కొందరుంటారు. అలాంటి వారిలో మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ ఒకరు. ఆయన మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు చేశారు. 'నిర్ణయం'(నాగార్జున), 'గాండీవం'(బాలకృష్ణ) సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారాయన. దర్శకుడిగా ప్రియదర్శన్ తొలి సినిమా మోహన్‌లాల్ 'పూచక్కోరు మూక్కుతి'(1984). 42ఏండ్లుగా దర్శక ప్రస్థానాన్ని సాగిస్తున్న ప్రియదర్శన్.. ఎట్టకేలకు 100 సినిమాల మైలురాయికి చేరుకున్నారు. తన తొలిచిత్ర కథానాయకుడైన మోహన్‌లాల్‌తోనే తన వందవ చిత్రాన్ని కూడా చేస్తానని ముందే చెప్పారు ప్రియదర్శన్. ఆయన చెప్పినట్టుగానే ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. స్వయంగా మోహన్‌లాలే తన సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పోస్ట్ చేశారు. 'సినిమా పట్ల ప్రియదర్శన్‌కు ఉన్న ప్రేమ వల్లే ఈ ఫీట్ సాధ్యమైంది. ఈ వంద సినిమాల ప్రయాణంలో నేనూ భాగం కావడం ఆనందంగా ఉంది. త్వరలో మరో మంచి కథతో కలుస్తాం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. మోహన్‌లాల్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వచ్చిన కాలాపానీ, మిన్నరం, మరక్కార్ చిత్రాలు మలయాళంలో అఖండ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. ప్రియదర్శన్ సినిమా అంటే బాలీవుడ్‌లోనూ క్రేజే. అక్షయ్‌కుమార్ హీరోగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'భూత్‌బంగ్లా' సినిమా ఏప్రిల్ 10న విడుదల కానుంది.

## తెరచాప ఓ విలేజ్ పొలిటికల్ డ్రామా



నవీన్‌రాజ్ శంకరపు, పూజ సహోసిని, శ్రీలు ప్రధాన పాత్రలు పోషిస్తున్న విలేజ్ పొలిటికల్ డ్రామా 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకుడు. కైలాష్ దుర్గం నిర్మాత. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. ఇది సముద్రతీరంలోని ఓ ఊరికథ అని ట్రైలర్ చెబుతున్నది. ప్రేమ, ఆప్యాయతలతో కలిసిమెలసి ఉండాల్సిన ఊరిలో రాజకీయాలు, భేద భావాలు హెచ్చరిల్లితే.. ఆ పరిస్థితులపై పోరాడుతున్న ఓ యువకుడి కథ ఇదని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాకీ, నాగమహేష్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: జోయెల్ జార్జ్, మిద్దె మనోజ్‌కుమార్, కెమెరా: అజీమ్ అండ్ వెంకట్, సంగీతం: ప్రజాల్ క్రిష్, నిర్మాణం: అనన్య క్రియేషన్స్.

## డైమండ్ డెకాయిట్ రివేంజ్



పార్థగోపాల్ నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'డైమండ్ డెకాయిట్'. మేఘన కథానాయిక. కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఈ ప్రతీకార కథాంశానికి సూర్య జి.యాదవ్ దర్శకుడు. ఏప్రిల్‌లో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా పాటలను దర్శకుడు వీఎన్ ఆదిత్య హైదరాబాద్‌లో విడుదల చేశారు. పాటలు ఆకట్టుకునేలా ఉన్నాయని, కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని వీఎన్ ఆదిత్య నమ్మకం వెలిబుచ్చారు. ఆకట్టుకునే కథా, కథనాలతో ఈ సినిమా ఉంటుందని, సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలమని దర్శకుడు సూర్య జి.యాదవ్ తెలిపారు.

## ఇరాన్-అమెరికా వార్ ఎఫెక్ట్

### షకీరా ఇండియా మ్యూజిక్ కాన్సర్ట్ రద్దు

ప్రపంచ ప్రఖ్యాత పాప్ సింగర్ షకీరా భారతదేశంలో నిర్వహించాల్సిన సంగీత కచేరీలు అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు తెలుస్తుంది. పశ్చిమాసియాలో, ముఖ్యంగా అమెరికా మరియు ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు మరియు యుద్ధ వాతావరణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. జోమాటోకు చెందిన 'డిస్ట్రిక్ట్' (ఐఆర్‌తీఐష్) ప్లాట్‌ఫారమ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10, 11 తేదీల్లో ముంబైలో, అలాగే ఏప్రిల్ 15న ఢిల్లీలో ఈ వేడుకలు జరగాల్సి ఉంది. దాదాపు 19 ఏళ్ల తర్వాత షకీరా భారత్‌లో ప్రదర్శన ఇవ్వబోతుండటంతో భారీ ఎత్తున టికెట్లు అమ్ముడయ్యాయి. అయితే ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా షకిరాతో పాటు, అభిమానుల భద్రతే తమకు ముఖ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. టికెట్లు కొనుగోలు చేసిన వారికి 5 నుంచి 7 పని దినాల్లో పూర్తి డబ్బు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు. కాగా, కేవలం కాన్సర్ట్ టికెట్లే కాకుండా విమాన ప్రయాణాలు, హోటల్ బుకింగ్స్ చేసుకున్న అభిమానులు ఈ హఠాత్తు నిర్ణయంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103